సూర్య
తెలుగు దినపత్రిక
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
గురువారం | 16 | జనవరి | 2025 | పేజీలు : 20




## వీరభద్రుడి నిజరూప దర్శన భాగ్యం



- మకర సంక్రాంతి పర్వదినాన భక్తులకు దర్శనం
- స్వామివారికి అభిషేకాలు నిర్వహించిన అర్చకులు
- భక్తులతో కిక్కిరిసిన ఆలయ ప్రాంగణం

2లో

## బీసీ రిజర్వేషన్లు ఖరారు కాగానే ఎన్నికలు

### కొత్తకొండ వీరన్నను దర్శించుకున్న మంత్రి పొన్నం



భీమదేవరపల్లి, జనవరి 15(మేజర్ న్యూస్ సూర్య): బీసీ రిజర్వేషన్ల కోసం వేసిన డెడికేషన్ కమిటీ నివేదిక రాగానే స్థానిక సంస్థలకు ఎన్నికలు జరుగుతాయని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవారం కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో జరుగుతున్న జాతర బ్రహ్మోత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరభద్ర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ త్వరలోనే రిజర్వేషన్లు ఖరారు చేసి ఎన్నికలకు వెళ్తామని, నాయకులు సిద్ధంగా ఉండాలన్నారు. కొత్తకొండ మండలం మిగతా 5లో..

## భక్తుల కొంగుబంగారం వీరభద్ర స్వామి





- మకర సంక్రాంతి రోజున వీరన్నకు రుద్రాభిషేకం
- కొండపై ఉన్న స్వయంభూ ఆత్మ లింగానికి అభిషేకం
- ఆలయ ప్రాశస్త్యాన్ని వివరించిన ముఖ్య అర్చకులు మొగిలిపాలెం రాంబాబు

భీమదేవరపల్లి, జనవరి 15(మేజర్ న్యూస్ సూర్య): ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన కొత్తకొండ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయ ప్రాశస్త్యాన్ని మకర సంక్రాంతి పర్వదినాన ఆలయ ముఖ్య అర్చకులు మొగిలిపాలెం రాంబాబు భక్తులకు వివరించారు. ఆలయ చరిత్ర గూర్చి వివరిస్తూ.. ప్రముఖ శైవక్షేత్రాల్లో ఒకటిగా వీరభద్రస్వామి దేవాలయం విలసిల్లుతోందని, క్రీ.శ. 1600 సంవత్సరంలో కొంత మంది కుమ్మరులు కొండపైకి వంట చెరకు కోసం ఎడ్లబండ్లతో వెళ్లి అక్కడ వంట చెరకు సమకూర్చుకుని సేద తీరిన పిదప ఎడ్లు కనబడకపోవడంతో మిగతా 2లో..




## భక్తుల జోరు...జాతర హోరు

- భక్త జనసంద్రంగా గీసుగొండ జాతర
- మొక్కులు చెల్లించుకున్న భక్తులు
- గోవిందా..గోవిందా..నామస్మరణతో మారుమ్రోగిన జాతర ప్రాంగణం
- నేటితో ముగియనున్న జాతర

7లో

## అందరి సహకారంతో సంస్థ అభివృద్ధికి కృషి చేస్తాం

- రక్షణతో కూడిన ఉత్పత్తిపై ప్రత్యేక దృష్టి
- భూ నిర్వాసిత రైతులకు త్వరలో పరిహారం చెల్లించేలా చూస్తాం
- వివాదాస్పద భూములపై స్పష్టత ఉంది
- ఓసి త్రీ పరిసర గ్రామాల ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటాం



3లో

## సూర్య కథనానికి స్పందన

- ప్రమాదకరంగా వ్యవసాయ బావులు
- శీర్షికకు స్పందించిన అధికారులు
- వ్యవసాయ బావులు వద్ద భారికేడ్లు ఏర్పాటు




2లో

## చెరువు శిఖం స్వాహా!?

- గొర్రెల్లకుంటను చదును చేసి పొలంగా మార్చిన వైనం
- సుమారు రెండున్నర ఎకరాల వరకు ఆక్రమణకు గురి

7లో



# వీరభద్రుడి నిజరూప దర్శన భాగ్యం

**మకర సంక్రాంతి పర్వదినాన భక్తులకు దర్శనం**

**స్వామివారికి అభిషేకాలు నిర్వహించిన అర్చకులు**

**భక్తులతో కిక్కిరిసిన ఆలయ ప్రాంగణం**



భీమదేవరపల్లి, జనవరి 15(మేజర్ న్యూస్ సూర్య): కొత్తకొండ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం కొత్తకొండ వీరభద్రుడి సన్నిధి భక్తులతో కిక్కిరిసిపోయింది. కోర మీసాల స్వామిని దర్శించుకునేందుకు భక్తులు క్యూ లైన్లలో బారులు తీరారు. ఈ సందర్భంగా అర్చకులు వీరభద్ర స్వామికి విశేష పూజలు నిర్వహించారు. వీరభద్ర స్వామిని నిజరూపంలో దర్శించుకునే భాగ్యం భక్తులకు సంక్రాంతి పర్వదినంలో మాత్రమే దక్కుతుంది. దీంతో స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేశారు. వీరన్న కు ఎలాంటి ఆభరణాలు, అలంకరణలు లేకుండా స్వామి నిరాడంబర స్వరూపంతో భక్తులకు దర్శనం ఇస్తారు. ఆలయంలో వీరభద్ర స్వామికి అర్చకులు రుద్రాభిషేకం, రసాభిషేకం, క్షీరాభిషేకం నిర్వహించారు. ఉత్తరాయణ పుణ్యకాలాల్లో స్వామివారిని దర్శించుకుంటే భక్తులకు సమస్త పీడల నుండి విముక్తి కలగడమే కాక భోగభాగ్యాలు, ఆయురారోగ్యాలు కలుగుతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం.కనుమ ఉత్సవం సందర్భంగా బుధవారం స్వామివారికి గణపతి పూజ, పుణ్యాహవాచనం, మంటపపూజ, నందీశ్వర పూజ, మంత్రపుష్పం, బలిహరణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి అత్యంత ప్రీతికరమైన గుమ్మడికాయలు, కోర మీసాలు సమర్పించి కోడెలు కట్టి మొక్కులు చెల్లించుకున్నారు.

# సూర్య కథనానికి స్పందన

**ప్రమాదకరంగా వ్యవసాయ బావులు**

**శీర్షికకు స్పందించిన అధికారులు**

**వ్యవసాయ బావులు వద్ద భారికేడ్లు ఏర్పాటు**



సూర్య

12 Jan 2025 - Page 4

ప్రమాదకరంగా వ్యవసాయ బావులు

జాతరకు వచ్చే భక్తులు జర భద్రం...

రాత్రివేళ వచ్చేముందు జాగ్రత్త!... రక్షణ గోడ సైతం లేని వైనం


వాహనదారులకు పొంచి ఉన్న ప్రమాదం

గీసుగొండ జనవరి15 మేజర్ న్యూస్ (సూర్య) : ప్రమాదకరంగా వ్యవసాయ బావులు అనే శీర్షికకు అధికారులు స్పందించారు.మండలంలోని పోతరాజు పల్లి నుండి గీసుగొండకు వచ్చే రహదారిలో రోడ్డుకు ఆనుకొని ప్రమదకరంగా ఉన్న వ్యవసాయ బావుల వద్ద అధికారులు భారీకెడ్లు ఏర్పాటు చేశారు.

# భక్తుల కొంగుబంగారం వీరభద్ర స్వామి

మొదటి పేజీ తరువాయి..

రాత్రి అక్కడే నిద్రకు ఉపక్రమించారని ఆ రాత్రి వారికి వీరభద్రుడు కలలో కనిపించి గుట్టపై నుంచి కిందికి దించి, ఆలయంలో ప్రతిష్ఠిస్తే మీ ఎడ్లు లభిస్తాయని చెప్పి అదృశ్యమైనట్లు ప్రతీతి. స్వామివారి అనుమతి ప్రకారం గుట్ట కింద వీరభద్ర స్వామిని ప్రతిష్టించినట్లు వివరించారు. ఈ క్రమంలో స్వామివారి కాలు విరిగినట్లు స్థానికులు చెబుతుంటారు. ఆలయం క్రీ.శ.1410లో శ్రీ మల్లికార్జుని పండితుని మనుమడు కేదారి పండితుడు ప్రతిష్ఠించినట్లు చరిత్ర ఆధారంగా తెలుస్తుందని మొగిలిపాలెం రాంబాబు భక్తులకు వివరించారు. కాగా ప్రతి ఏటా జనవరి మాసంలో వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించబడతాయని, స్వామి వారి కళ్యాణం తో మొదలై, అగ్ని గుండాలతో బ్రహ్మోత్సవాలు ఘనంగా ముగుస్తాయని వివరించారు. మంగళవారం మకర సంక్రాంతి పర్వదినం సందర్భంగా స్వామివారి నిజరూప దర్శన భాగ్యం భక్తులకు దక్కుతుందన్నారు. కాగా బ్రహ్మోత్సవాల్లో భాగంగా నేడు స్వామివారికి నాగవెల్లి, పుష్ప యాగాన్ని నిర్వహించి ప్రత్యేక పూజలు చేయనున్నట్లు తెలిపారు. ఈ పూజ ద్వారా వీరభద్ర స్వామి తేజో రూపుడై భక్తులను అనుగ్రహిస్తాడని తెలిపారు. రేపు బ్రహ్మోత్సవాల్లో భాగంగా త్రిశూల స్నానం నిర్వహించను న్నట్లు తెలిపారు. త్రిశూల స్నానం ద్వారా శారీరిక రుగ్మతలు తొలగి శరీరం కాంతివంతమై, ఆరోగ్యదాయకంగా ఉంటుందని సర్వపాపాలు హరింపబడతాయని తెలిపారు. చివరగా శనివారం రోజున అగ్నిగుండాల కార్యక్రమం జరుగు తుందన్నారు. శివుని జటాజుటం నుండి వీరభద్రుని ఆవిర్భావం దక్ష





యజ్ఞానికి ప్రతిరూపం ఈ అగ్నిగుండమని చెప్పారు. అగ్నిగుండాల్లో పాల్గొన్న భక్తులకు ఇతి బాధలు పోయి సంస్కార దోషములు తొలగి మనో వ్యాఖ్యాయ కర్మల నుంచి విముక్తి పొందుతారని తెలిపారు.

### కొండపై ఉన్న ఆత్మలింగానికి అభిషేకం

కొండపై ఉన్న స్వయంభూ ఆత్మలింగానికి ప్రతి యేడు రెండు పర్యాయాలు మాత్రమే అభిషేకం నిర్వహించడం జరుగుతుందని ఆలయ ముఖ్య అర్చకులు మొగిలిపాలెం రాంబాబు భక్తులకు తెలిపారు. సంవత్సరంలో మొదటగా మకర సంక్రాంతి రోజున, రెండోది శ్రావణ అమావాస్య రోజున కొండపై గల స్వామి వారికి క్షీరాభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేసినట్లు తెలిపారు. స్వామివారి అనుగ్రహంతో ప్రజలంతా సుఖశాంతులతో వర్ధిల్లాలని కోరుకున్నారు.

# గ్రామసభలు జవాబుదారీతనంగా నిర్వహించాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య**

పరకాల, జనవరి 15, మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అమలు చేసేందుకుగాను నిర్వహించే గ్రామ సభలు జవాబుదారీ తనంగా ఉండాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అన్నారు. గురువారం ఆత్మకూరు మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో మండల్ స్థాయి ఆఫీసర్స్ తో శిక్షణ కార్యక్రమం, గ్రామ స్థాయి బృందాలు, క్లస్టర్ స్థాయి అవగాహన సదస్సును నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి .ప్రావిణ్య పాల్గొని మాట్లాడుతూ ఈనెల 21 నుంచి 25 వరకు నిర్వహించే గ్రామసభలు ప్రభుత్వం అమలు చేయనున్న రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలపై నిర్దేశించిన భూములను, మైనింగ్ భూములను వివరాలు ఖచ్చితంగా సేకరించాలన్నారు. ప్రభుత్వం కొనుగోలు చేసిన భూముల వివరాలు సూచించాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ ఉత్తర్వులను అనుసరించి సేకరించిన వివరాలను గ్రామపంచాయతీ నోటీసు బోర్డుపై వివరాలు ఉంచి అభ్యంతరాలను స్వీకరించాలని, సేకరించిన వివరాలను మండల స్థాయి అధికారులకు తెలియజేయాలన్నారు. లేఅవుట్ మినహా, పడావున్న భూములను కూడా రైతు భరోసా పథకానికి అర్హులుగా గుర్తించాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా ఆదాయ వివరాలను సేకరించి అర్హులైన రేషన్ కార్డుల జాబితాలు లబ్ధిదారులు మధ్య దళారులను ఆశ్రయించకుండా సరియైన రీతిలో అర్హులైన వారి జాబితాలు గ్రామ సభలో ప్రజలకు నివేదించాలని కలెక్టర్ తెలిపారు. గ్రామ సభలకు ముందే ఒకరోజు వచ్చి అభ్యంతరాలను సేకరించి, ఉన్నతాధికారుల సలహా మేరకు తుది జాబితాను తయారుచేసి



గ్రామ సభలలో జాబితాను ప్రదర్శించాలని కలెక్టర్ తెలిపారు. గ్రామ సభలలో స్థానిక లబ్ధిదారులతో పాటు గ్రామస్థాయి ఇందిరమ్మ కమిటీలను కూడా ఆహ్వానించాలని కలెక్టర్ సూచించారు.పెండింగ్ సర్వేలు ఉన్న యెడల రేపటి లోగా పూర్తి చేయాలని సేకరించిన డేటాను పూర్తిస్థాయిలో భద్రంగా ఉంచి కంప్యూటర్ రీజన్ చేయాలని కలెక్టర్ తెలిపారు. గ్రామస్థాయి కమిటీలు, సబ్ కమిటీలు వారికి నిర్దేశించిన విధంగా పూర్తిస్థాయిలో సమర్థవంతంగా పనిచేయాలని తెలిపారు. సమావేశంలో ఆర్డీవో కె.నారాయణ, తహసిల్దార్ జగన్మోహన్ రెడ్డి, మండల అభివృద్ధి అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఏవో శ్రీనివాస్, ఎం పి ఓ విమల , గ్రామపంచాయతీ కార్యదర్శులు, స్పెషల్ అధికారులు ఏఈఓ లు, ఏఈవోలు, ఆర్ ఐ లు,తదితరులు పాల్గొన్నారు.






# సంక్షేమ పథకాలు పారదర్శకంగా అర్హులకు అందించాలి

**సంక్షేమ పథకాల అమలుకు**
**అధికారులందరూ అంకితభావంతో పనిచేయాలి**

**జనవరి 26న అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాలకు**
**లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను విజయవంతం చేయాలి**

**లబ్ధిదారుల ఎంపిక అనేది నిరంతర ప్రక్రియ**
**బృందాలు,అధికారులు సమన్వయంతో పనిచేయాలి**

**ప్రభుత్వం నిర్దేశించిన గడువు లోగా**
**లబ్ధిదారుల ఎంపికను పూర్తిచేయాలి**

**సందేహాలు నివృత్తికి బల్దియా ప్రధాన కార్యాలయంలో టోల్ ఫ్రీ**
**నంబర్ 1800 425 1980,**
**మొబైల్ నెం. 9701999645 ఏర్పాటు**
**నగర మేయర్ గుండు సుధారాణి**





వరంగల్ టౌన్, జనవరి 15, మేజర్ న్యూస్ సూర్య: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పథకాలు పారదర్శకంగా అర్హులకు అందేలా అంకితభావంతో కృషి చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు.బుధవారం జిడబ్ల్యూఎంసీ ప్రధాన కార్యాల యంలో కమిషనర్ అశ్విని తానాజీ వాఖేడేతో కలసి వార్డు ప్రత్యేక అధికారులు, ఇతర సంబంధిత అధికారులతో జనవరి 26 నుండి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ౹సంక్షేమ పథకాల విధి విధానాలు, ప్రభుత్వ మార్గదర్శకాలపై మేయర్ అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల వంటి కీలకమైన నాలుగు సంక్షేమ పథకాల అమలును జనవరి 26న ప్రారంభించనున్న నేపథ్యంలో జిడబ్ల్యూఎంసీ వ్యాప్తంగా నోడల్ అధికారుల పర్యవేక్షణలో నియమించిన వార్డు ప్రత్యేక అధికారులు, బృందాలు సానుకూల దృక్పథంతో, నిబద్ధతతో పనిచేయాలని పేర్కొన్నారు. వార్డు సభలను పక్కాగా నిర్వహించాలని, ఈ నెల 16 నేటి నుంచి 20 వరకు చేపట్టే క్షేత్రస్థాయి సర్వే లో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అత్యంత జాగ్రత్తగా ఈ ప్రక్రియను సజావుగా పూర్తిచేసి, 21 నుంచి 25 వరకు నిర్వహించే వార్డు సభలు పక్కాగా జరిగే విధంగా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. డేటా ఎంట్రీ లో తప్పులు దొర్లకుండా చూడాలని, ఫ్లెక్సీ లు, మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసుకోవాలని, వార్డు సభల్లో వచ్చే ఫిర్యాదులపై స్వీకరించాలని, వార్డు సభల నిర్వహణ తేదీలను ఆయా వార్డులో ముందస్తుగా విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. లబ్ధిదారుల ఎంపిక అనేది నిరంతర ప్రక్రియ అని, ప్రజాపాలన లో దరఖాస్తు చేసుకొని వారి దరఖాస్తులను స్వీకరించాలని సూచించారు. సందేహాలు నివృత్తికి బల్దియా ప్రధాన కార్యాలయంలో కంట్రోల్ రూమ్, టోల్ ఫ్రీ నంబర్1800 425 1980, మొబైల్ నెం. 9701999645 ఏర్పాటు చేసినట్లు మేయర్ తెలిపారు. అనంతరం జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్, ఇందిరమ్మ ఇండ్ల పథక నోడల్ అధికారి డాక్టర్ అశ్వినీ తానాజీ వాఖేడే మాట్లాడుతూ ఆయా పథకాల క్షేత్ర స్థాయిలో సర్వే, పరిశీలన కొరకు నియమించిన బృందాలు అత్యంత పారదర్శకంగా జవాబుదారీగా నిర్వహించాలని పేర్కొన్నారు. బల్దియా వ్యాప్తంగా నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్ల సర్వే గురువారం సాయంత్రం లోగా పూర్తి కావాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనలను తూ చ తప్పకుండా పాటిస్తూ లబ్ధిదారుల ఎంపిక నిమిత్తం పరిశీలన జరగాలని, అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో అదనపు కమిషనర్ జోనా, వరంగల్ ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, ప్రత్యేక అధికారులు పుష్పాలత, ఉప కమిషనర్ కృష్ణారెడ్డి, పన్నుల అధికారి శ్రీనివాస్, తహసీల్దార్ నాగేశ్వర రావు, సర్వే బృందాలు, తదితరులు పాల్గొన్నారు.



## అందరి సహకారంతో సంస్థ అభివృద్ధికి కృషి చేస్తాం



గణపురం,జనవరి 15 మేజర్ న్యూస్ సూర్య: సింగరేణి అధికారులు కార్మికులు పరిసల గ్రామాల ప్రజల సహకారంతో 2025 నూతన సంవత్సరంలో సంస్థ అభివృద్ధికి కృషి చేస్తామని భూపాలపల్లి సింగరేణి జియం అన్నారు. బుధవారం బస్వరాజుపల్లి సమీపంలోని సింగరేణి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రక్షణతో కూడిన ఉత్పత్తిపై ప్రత్యేక దృష్టి సారించామని కార్మికుల సంక్షేమానికి సింగరేణి సంస్థ పెద్దపీట వేస్తుందన్నారు. ముఖ్యంగా ఓ సి త్రీ పరిసర గ్రామాల భూ నిర్వాసిత రైతులకు ఇబ్బంది లేకుండా త్వరలో వారికి పరిహారం అందేలా చూస్తామన్నారు. అదేవిధంగా వివాదాస్పద భూములపై తమకు స్పష్టత ఉందన్నారు. రైతులకు ఎలాంటి సమస్యలున్నా తమకు నేరుగా తెలపాలన్నారు. ఓ సి త్రీ పరిసర గ్రామాల ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటామని ఆయన అన్నారు. త్వరలో నిర్వాసిత గ్రామాల్లో షెడ్యూల్ ప్రకారం వైద్య శిబిరాలు నిర్వహించడంతోపాటు పలు విభాగాల్లో ఉచిత శిక్షణ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు జి ఎం ఈ సందర్భంగా తెలిపారు. సంస్థ మనుగడ కోసం ప్రతి ఒక్కరు అంకితభావంతో పనిచేయాలని 2005 నూతన సంవత్సరంలో ఉత్పత్తి లక్ష్యాన్ని చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎరియా ఇంజనీర్ రామకృష్ణ ప్రాజెక్ట్ ఆఫీసర్ బిక్షమయ్య వెల్ఫేర్ అధికారులు సాయికృష్ణ, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## షరీఫ్ దర్గా ఉర్సు ఉత్సవాలకు గిలాఫ్ పంపించిన చల్లా

పరకాల, జనవరి 15, మేజర్ న్యూస్ సూర్య: ఈ నెల 16 ,17 తేదీలలో అన్నారం షరీఫ్ ఉర్సు ఉత్సవాలకు బుధవారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి వారి స్వగృహం నుండి యాఖుబ్ షరీఫ్ దర్గా కు సమర్పించుటకు గిలాఫ్ చాదర్ జిల్లా మైనారిటీ నాయకుల ద్వారా పంపించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ అన్నారం షరీఫ్ దర్గా మత సామరస్యానికి ప్రతీక అని ఆ దేవుడి ఆశీస్సులతో అందరు సోదర భావంతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా మైనార్టీ అధ్యక్షులు నయీమోద్దీన్, దామెర మాజీ వైస్ ఎంపిపి జాకిర్ అలి,జిల్లా మైనారిటీ నాయకులు జలాలోద్దిన్,ఇస్మాయిల్ ,సంగెం మాజీ కో అప్షన్ మన్సూర్ అలి ,షకీల్,సలీమ్, ఆరీఫ్, అజ్మత్,ఆబిద్, ఇక్బాల్,మహమ్మద్ ఖైరత్ ,ఆఫ్రోజ్ ,అమీనా బీ ,కరీమా బీ,ఆత్మకూరు దామెర అధ్యక్షులు సంజీవరెడ్డి, రాము,పెద్దాపురం సొసైటీ చైర్మన్ బొల్లు రాజు, కొగిలివాయి ఎంపిటిసి కిరణ్,మాజీ సర్పంచ్ రఘుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.









## ఘనంగా మాయావతి జన్మదిన వేడుకలు

పరకాల, జనవరి 15, మేజర్ న్యూస్ సూర్య: ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, బీఎస్పీ అధినేత్రి మాయావతి జన్మదిన వేడుకలు బుధవారం పరకాల పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పరకాల నియోజకవర్గ బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. పరకాల పోచమ్మ గుడి దగ్గర నుండి ప్రభుత్వ ఆసుపత్రి వరకు ర్యాలీ నిర్వహించి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి శనిగరపు రాజు మాట్లాడుతూ మాయావతి భారతదేశానికి గుండెకాయ అయినటువంటి ఉత్తర ప్రదేశ్ కు నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా పని చేశారని చెప్పారు. ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని పేర్కొన్నారు. మాయావతి పుట్టిన రోజును జనకల్యాణ్ దివస్ గా జరుపుకోవాలని పిలుపు నిచ్చారు. జిల్లా అధ్యక్షులు పసుల వినయ్ అంబేడ్కర్ , నియోజకవర్గ ఇంచార్జ్ క్రరె రమేష్, ముత్యాల నరేందర్, పట్టణ అధ్యక్షురాలు మడికొండ రవళి, మండల నాయకులు దుర్గ ప్రసాద్, పసుల బిక్షపతి, మేకల విష్ణు, నాగుల పవన్ కళ్యాణ్, మనోజ్, మారేపల్లి హరీష్, ఈర్ల ప్రశాంత్, ఈర్ల సునీల్, శనిగరపు విశ్వతేజ తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలి



### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సూర్య ): ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు అందించాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.జిల్లా కలెక్టర్ బుధవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లాలోని ప్రత్యేక అధికారులు ఎంపీడీవోలు, తహసిల్దార్లు, ఎంపీఓలు, మున్సిపల్ కమిషనర్స్, సంబంధిత అధికారులతో ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, తదితర అంశాలపై అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో (రెవెన్యూ) కే. వీర బ్రహ్మచారి లతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా సంక్షేమ అభివృద్ధి పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరవేయడానికి జిల్లా యంత్రాంగం, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దారులు, మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీ విస్తరణ అధికారులు, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి పథకం అందే విధంగా కృషి చేస్తూ విధులు నిర్వహించాలని సూచించారు.అందుకు పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు.ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా వచ్చిన ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులను ఇప్పటికే క్షేత్రస్థాయిలో ప్రత్యేక బృందాల చేత సర్వే నిర్వహించడం జరిగిందన్నారు, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నూతన రేషన్ కార్డుల మంజూరు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలను అర్హులైన



ప్రతి ఒక్కరికి అందించాలని అందుకోసం ప్రత్యేకంగా అన్ని విభాగాలతో కలిపి ఒక బృందంగా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్, తొర్రూరు రెవెన్యూ డివిజనల్ అధికారులు గణేష్, కృష్ణవేణి, డిసిఓ వెంకటేశ్వర్లు, జడ్పి సీఈవో పురుషోత్తం, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, సిపిఓ సుబ్బారావు, బీసీ సంక్షేమ శాఖ అధికారి నరసింహస్వామి, డి ఎ వో విజయనిర్మల, డివిహెచ్ఓ డాక్టర్ కిరణ్ కుమార్, డిపిఓ హరిప్రసాద్, గ్రౌండ్ వాటర్ డి డి సురేష్, డి హెచ్ ఓ మరియన్న, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సమర్థవంతంగా యుజీడి సర్వే నిర్వహించండి

### బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే

వరంగల్ టౌన్, జనవరి 15, మేజర్ న్యూస్ సూర్య: సమర్థవంతంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సర్వే (యుజిడి) నిర్వహించాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. బుధవారం నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేయడానికి వివిధ ప్రాంతాలలో డ్రోన్ ద్వారా కన్సల్టెంట్స్ ఏజెన్సీ ద్వారా కొనసాగుతున్న సర్వేను కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా ఉనికి చెర్ల పెంబర్తి చెరువు (హాసన్ పర్తి) కోట చెరువు, కాశీబుగ్గ ప్రాంతం లో కమిషనర్ పర్యటించి సర్వే కొనసాగుతున్న





తీరు పురోగతిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణంలో భాగంగా నగరం లో ఎంపిక చేసిన చెరువుల సమీపంలో సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ (ఎస్ టి పి) లను ఏర్పాటు చేయాల్సి ఉంటుందని, యూజీడి ఏర్పాటు లో భాగం గా అండర్ గ్రౌండ్ ద్వారా పైపులను ఏర్పాటు చేసి వాటి ద్వారా మురికి నీటిని ఎస్ టీ పి లకు తరలించి శుద్ధీకరణ చేసి అట్టి నీటిని వ్యవసాయ అవసరాలకు, మొక్కల ఎదుగుదలకు వినియోగించవచ్చునని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర ,ఇన్చార్జ్ సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ ,ఈ ఈ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ సంక్షేమ పథకాలు

# అర్హులకు అందేలా పటిష్ట కార్యాచరణ




**సందేహాల నివృత్తి కొరకు**

**టోల్ ఫ్రీనెంబర్ 1800 425 3424 ఏర్పాటు**

**జనవరి 26 నుంచి నాలుగు నూతన పథకాల అమలు**

**జనవరి16 నుండి 20 వరకు పరిశీలన**

**జనవరి 21 నుండి 25 వరకు జరిగే గ్రామ, వార్డు సభలకు జిల్లా ప్రజలు సహకరించాలి**

**జిల్లా ప్రజలు ఎలాంటి అపోహలను నమ్మొద్దు**

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

వరంగల్ టౌన్, జనవరి 15 ,మేజర్ న్యూస్ సూర్య: అర్హులందరికి ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు చేరేలా పటిష్ట కార్యాచరణ అమలు చేస్తున్నట్లు వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. అందుకు గాను ఈ నెల 16 నుండి 20 వరకు నిర్వహించేక్షేత్ర స్థాయి పరిశీలన, 21 నుండి 25 వరకు గ్రామ, వార్డు సభలకు జిల్లా ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద నేడోక ఒక ప్రకటనలో తెలిపారు.నాలుగు పథకాల క్షేత్ర స్థాయిలో పరిశీలన, గ్రామసభల నిర్వహణకు జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి ని జిల్లా నోడల్ అధికారిగా నియమించినట్లు తెలిపారు. పథకాల వారిగా రైతు బంధు కు జిల్లా వ్యవసాయ అధికారిని, ఇందిరమ్మ ఆత్మీయ పథకానికి జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి (డిఆర్డిఓ)ను, రేషన్ కార్డులకు జిల్లా పౌరసరఫరాల అధికారి, ఇందిరమ్మ ఇండ్ల పథకానికి జిల్లా పరిషత్తు సీఈవో ను నోడల్ అధికారిగా నియమించినట్లు కలెక్టర్ తెలిపారు.జిల్లాలోని 11 మండలాలు, 32 జిడబ్ల్యూ ఎంసీ వార్డులు, నర్సంపేట, వర్ధన్నపేట వార్డులకు మండల ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో బృందాలను నియమించడం జరిగిందన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం నుంచి ప్రారంభించనుందని పేర్కొన్నారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా పంట వేసినా, వేయక పోయినా అందుతుందని తెలిపారు. రైతులు అనవసర అపోహలు పెట్టుకోవద్దని, రైతు భరోసా పథకానికి ఎటువంటి పరిమితులు లేవని, వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు 12 వేలు పెట్టుబడి సహాయం ప్రభుత్వం అందిస్తుందని కలెక్టర్ తెలిపారు. భూమిలేని వ్యవసాయ కూలీల కుటుంబాలకు ఏడాదికి 12 వేలు రూపాయలను అందించనున్నట్లు చెప్పారు. ఒక్కో విడతకు 6 వేల చొప్పున రెండు విడతలుగా అందించేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ప్రారంభించనుందని, 2023-24 సంవత్సరానికి ఉపాధి హామీ క్రింద పని చేసిన భూమి లేని రైతు కుటుంబాలకు ఈ పథకం వర్తిస్తుందని అన్నారు. జిల్లాలో 20 రోజులు ఉపాధి హామీ కూలీలు గా పని చేసిన కార్మికుల జాబితాను తీసుకొని ఆధార్ కార్డు ట్యాగ్ ప్రకారం పరిశీలిస్తూ భూమిలేని కుటుంబాలను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే ద్వారా సొంత భూమి ఉండి ఇండ్లు లేని కుటుంబాల జాబితాను సిద్ధం చేశామని తెలిపారు. జనవరి 16 నుండి 20 వరకు గ్రామ, వార్డులలో ఆయా బృందాలు క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తారని, జనవరి 21 నుండి 25 వరకు గ్రామ, వార్డు సభలు నిర్వహించి అభ్యంతరాలను స్వీకరించడం జరుగుతుందని పేర్కొన్నారు. అర్హుల జాబితా గ్రామాల వారీగా సిద్ధం చేసిన తర్వాత, ఏ గ్రామంలో ఎంత మంది అర్హులకు మొదటి విడత ఇల్లు అందించాలనేది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల ప్రభుత్వ సంక్షేమ పథకాల పై సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శులను, ఎం పి డి ఓ లను సంప్రదించి సందేహాలను నివృత్తి చేసుకోవాలని లేదా కలెక్టరేట్లోనీ కంట్రోల్ రూమ్ నెంబర్ 1800 425 3424 కు సంప్రదించాలని కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు.



# బీసీ రిజర్వేషన్లు ఖరారు కాగానే ఎన్నికలు

మొదటి పేజీ తరువాయి..



చేస్తున్నామని, రాష్ట్రంలో మండలాల ఏర్పాటు జరిగినప్పుడు కొత్తకొండ కూడా మండలం ఏర్పడుతుందని అన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేస్తున్నామన్నారు. వంగరలోని పీవీ స్మృతి వనం, ముత్తారం త్రి కుటేశ్వరాలయం అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని చెప్పారు. వీటన్నింటినీ కలుపుకొని పర్యాటక కేంద్రంగా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. వీరభద్ర స్వామి దేవాలయం పరిధిని విస్తరించేందుకే ఇతర నియోజకవర్గాల నుండి ధర్మకర్తలను నియమించామని మంత్రి స్పష్టం చేశారు. వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల్లో భక్తులకు అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, ఎక్కడైనా అసౌకర్యం కలిగితే అందుకు భక్తులు క్షమించాలని అన్నారు. రాబోయే కాలంలో వీరభద్ర స్వామి ఆలయాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ వీరభద్ర స్వామిని దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. వర్ధన్నపేట నియోజవర్గం నుండి ధర్మకర్తను నియమించినందుకు మంత్రి పొన్నం ప్రభాకర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిట్టెంపెల్లి ఐలయ్య, జాతర చైర్మన్ కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్త, కాంగ్రెస్ నాయకురాలు కర్ణకంటి మంజులరెడ్డి, మాజీ మండలాధ్యక్షుడు ఊసకోయిల ప్రకాష్, నాయకులు కొలుగూరి రాజు, ఆదరి రవీందర్, ఈవో కిషన్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వసతి గృహాల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 15,మేజర్ న్యూస్ (సూర్య ):వసతి గృహాల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, గిరిజన, అన్ని సంక్షేమ వసతి గృహాల నిర్వహణపై ప్రత్యేక సమావేశంను బుధవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారి లతో కలిసి సంబంధిత ప్రత్యేక అధికారులు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ లతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని సంక్షేమ వసతి గృహాలలో ప్రభుత్వం కల్పించిన డైట్ మెనూ ప్రకారం రుచికరమైన ఆహారాన్ని అందించాలనీ, వసతి గృహాల నిర్వహణ త్రాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, తదితర సౌకర్యాలను కల్పించాలని,విద్యార్థినీ,విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రత్యేక అధికారులు నిత్యం





హాస్టల్ లను తనిఖీ చేయాలని సూచించారు,ఆహారం సిద్ధం చేసే సిబ్బంది పరిశుభ్రత పాటించాలని, వసతి గృహాలలో చదువుతున్న పిల్లలకు అందిస్తున్న ఆహారంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతినిత్యం విద్యార్థి నీ విద్యార్థులను గమనిస్తూ ఉండాలని వారి యొక్క మానసిక ఆరోగ్య పరిస్థితులను తెలుసుకోవాలని అన్నారు, షెడ్యూల్ ప్రకారము వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు.రాష్ట్రస్థాయిలో ప్రత్యేక అధికారులు సంక్షేమ వసతి గృహాల నిర్వహణపై సమీక్ష సమావేశం, తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అవసరం ఉన్న చోట అదనపు తరగతి గదులు, మరుగుదొడ్లు, నిర్మాణం, మరమ్మత్తులు చేయాలని కోరారు, ఆర్ఓ ప్లాంట్స్ ఏర్పాటు చేయాలని సూచించారు.క్లాస్ , స్టడీ రూమ్, కిచెన్, డైనింగ్ హాల్, పరిసర ప్రాంతాలు ఎప్పటికీ పరిశుభ్రంగాఉంచుకోవాలన్నారు.ఈ సమావేశంలో జెడ్పిసిఓ పురుషోత్తం, జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రవీందర్ రెడ్డి, అన్ని విభాగాల జిల్లా అధికారులు, సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# అధికారులు నిబద్ధతతో పనిచేయాలి





**లబ్ధిదారుల ఎంపిక అనేది నిరంతర ప్రక్రియ**

**మొదటి విడతలో నిరుపేదలకు ప్రాధాన్యం**

**ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు**

**అధికారులందరు అంకితభావంతో పనిచేయాలి**

**ప్రభుత్వం నిర్దేశించిన గడువు లోగా లబ్ధిదారుల**

**ఎంపికను పూర్తిచేయాలి**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

జనగామ అర్బన్, జనవరి 15 ,మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలకు అధికారులందరూ అంకితభావంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. బుధవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ జిల్లాలోని మూడు నియోజకవర్గాల ఆర్డీఓలు, ఎస్డీసీలు, తహసీల్దార్ లు, ఎంపిడిఓలు, ఎంపీఓలు, ఎంఏఓలు, మండల ప్రత్యేక అధికారులు, ఇతర సంబంధిత అధికారులతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జనవరి 26న అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాల విధివిధానాలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల వంటి కీలకమైన నాలుగు సంక్షేమ పథకాల అమలును జనవరి 26న ప్రారంభించనున్న నేపథ్యంలో జిల్లా, మండల స్థాయి అధికారులందరూ నిబద్ధతతో పనిచేయాలని పేర్కొన్నారు. గ్రామ సభలను పక్కాగా నిర్వహించాలని, ఈ నెల 16 నేటి నుంచి 20 వరకు చేపట్టే క్షేత్రస్థాయి సర్వేలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అత్యంత జాగ్రత్తగా ఈ ప్రక్రియను సజావుగా పూర్తిచేయాలని తెలిపారు. అలాగే 16 నుంచి 20 వరకు లబ్ధిదారుల ముసాయిదా జాబితా తయారీలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని, 21 నుంచి 24 వరకు నిర్వహించే గ్రామ సభలు పక్కాగా జరిగే విధంగా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. 21 నుంచి 25 వరకు డేటా ఎంట్రీ లో తప్పులు దొర్లకుండా చూడాలని, ఫ్లెక్సీలు, మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసుకోవాలని, అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల నోటీసు బోర్డులో ప్రచురించాలని, గ్రామ సభల్లో వచ్చే ఫిర్యాదులపై రిజిస్టర్ లను, కంట్రోల్ రూం లను ఏర్పాటు చేసి, అర్జీలను స్వీకరించాలని తెలిపారు. సర్వే, గ్రామ సభల పట్ల ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని సూచించారు. విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని, ప్రభుత్వ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ ఉత్పాదకతను పెంచేందుకు గాను వ్యవసాయ యోగ్యమైన భూములకు పంట పెట్టుబడి సాయం కింద ఎకరాకు రూ. 6 వేల చొప్పున రెండు విడతలుగా రూ. 12 వేలు భూ భారతి (ధరణి) పోర్టల్ లో నమోదైన వ్యవసాయ యోగ్యమైన భూమికి మాత్రమే రైతు భరోసా చెల్లిస్తుందని, అలాగే ఇళ్లు కాలనీలుగా మారిన అన్ని రకాల భూములు, రియల్ ఎస్టేట్ భూములు, లేఅవుట్ చేసిన భూములు, నాలా కన్వర్షన్ చేసిన భూములు, మైనింగ్ చేస్తున్న భూములు, గోదాములు నిర్మించిన భూములు, వివిధ ప్రభుత్వ ప్రాజెక్టుల కోసం సేకరించిన భూములు, రాళ్ళు, రప్పలు, గుట్టలతో నిండి, సాగుకు అనువుగా లేని భూములను గుర్తించి, తొలగించాలని సూచించారు. ఈ నెల 14, 15వ తేదీల్లో ఈ భూముల వివరాలను సేకరించాలని, 16వ తేదీ నుంచి ప్రతి రెవెన్యూ గ్రామాల వారీగా ఏఈఓ, ఆర్ఐ, సర్వేయర్ లు ఒక బృందంగా ఏర్పడి, కలిసికట్టుగా పనిచేయాలని, ఇందుకోసం ఆయా మండలాల తహసీల్దార్, మండల వ్యవసాయాధికారి బాధ్యులుగా ఉంటారని, వారు సంయుక్తంగా జాబితాలోని అన్ని సర్వే నంబర్ లను క్షేత్రస్థాయిలో సందర్శించి, వ్యవసాయానికి యోగ్యం కానీ భూములను ధృవీకరించుకోవాలని ఆదేశించారు. 3 లేదా 4 గ్రామాలకు కలిపి ఒక మండల స్థాయి క్లస్టర్ నోడల్ అధికారిని నియమించాలని, అలాగే ఈ ప్రక్రియ మొత్తాన్ని మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీల రెవెన్యూ రికార్డులన్నీ క్రోడీకరించుకోవడంతో పాటు గ్రామాల మ్యాపులను పరిశీలించాలన్నారు. ఈ యోగ్యం కాని భూముల జాబితాను ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా అత్యంత జాగ్రత్తగా రూపొందించాలని, ఈ జాబితాను గ్రామ సభల్లో ప్రదర్శించాలని, చదివి వినిపించాలని, చర్చించిన తర్వాతనే వెల్లడించాలని తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద భూమి లేని వ్యవసాయ కూలి కుటుంబానికి రూ. 6 వేల చొప్పున రెండు విడతలుగా రూ. 12 వేల నగదు సాయం అందించనున్న నేపథ్యంలో 2023–24 సంవత్సరానికి గాను కనీసం 20 రోజులు ఉపాధి హామీ పని దినాలు పూర్తిచేసుకున్న భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబానికి ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. ఇందుకోసం రాష్ట్రస్థాయి నుంచి జిల్లాల వారీగా వచ్చిన ముసాయిదా అర్హుల జాబితాలో లబ్ధిదారులను గుర్తించే ప్రక్రియలో భాగంగా ఉపాధి హామీ కూలీ గుర్తింపు కార్డును, ఆధార్ కార్డుతో లింక్ చేయాలని, లేని వాటిని నవీకరించాలని, ఈ ప్రక్రియకు బాధ్యులుగా ఎంపిడిఓ ఉంటారని, ఎంపిడిఓలు, ఎంపిఓలు సమన్వయంతో పనిచేయాలని, అలాగే ప్రతి గ్రామ సభల్లో ఈ జాబితాను ప్రచురించాలని, చదివి వినిపించాలని, ఎలాంటి అపోహలు తలెత్తకుండా గ్రామ సభల్లో చర్చించి, ఆమోదించడం జరుగుతుందని సూచించారు. ఒకవేళ ఏమైనా అభ్యంతరాలు గ్రామ సభల్లో వస్తే, వాటిని స్వీకరించి, పరిశీలించి, పది రోజుల్లోగా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొత్త రేషన్ కార్డులు కొత్త ఆహార భద్రత కార్డులు పథకంలో భాగంగా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారికి ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. రాష్ట్ర స్థాయి నుంచి అన్ని జిల్లాల వారీగా కుల గణన సర్వే ఆధారంగా తయారు చేసిన రేషన్ కార్డులు లేని పేద కుటుంబాల జాబితా ప్రకారం పరిశీలించాలని, ఇందుకోసం జిల్లా స్థాయిలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ), డీసీఎస్ఓ పర్యవేక్షకులుగా వ్యవహరించాలని, మండల స్థాయిలో ఎంపిడిఓ, మున్సిపాలిటీలో మునిసిపల్ కమిషనర్ ఈ మొత్తం ప్రక్రియకు బాధ్యులుగా ఉంటారని తెలిపారు. భూములు, ఆదాయం తదితర అంశాలను రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు గుర్తించాలని, పంచాయతీ కార్యదర్శులు కుటుంబాల వివరాలను సేకరించాలని సూచించారు. అందుకు సంబంధించిన ఫీల్ వెరిఫికేషన్ ఫార్మ్ లో కుటుంబాల సమగ్ర వివరాలను తప్పులు లేకుండా నమోదు చేసి, ఈ ముసాయిదా జాబితాను గ్రామ, వార్డు సభల్లో ప్రదర్శించాలని, చదివి వినిపించాలని, చర్చించిన తర్వాతే అమోదించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఒక రేషన్ కార్డు ఒక వ్యక్తికి ఒకే చోట ఉండాలన్నారు. గ్రామీణంలో వార్షిక ఆదాయం రూ. 1.50 ఉండాలని, అర్బన్ లో రూ. రెండు లక్షలుగా ఉండాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద జీఓ నంబర్ 7 ప్రకారం దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న గృహాలు, ఇళ్లు లేనివారు, పూరిగుడిసెలు ఉన్నవారు, అద్దె ఇళ్లలో నివాసం ఉన్నవారు, నిర్మాణానికి స్థలం ఉన్నవారు అర్హులను తెలిపారు. ఇందులో భాగంగా మట్టి గోడలు, పైకప్పు లేని గృహాలు, వితంతువులకు, భూమిలేని వ్యవసాయ కూలీలు, పారిశుద్ధ్య కార్మికులు, దివ్యాంగులకు మొదటి ప్రాధాన్యతగా ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఇందుకోసం ఈ నెల 18 లోగా ఎంపిడిఓలు, మునిసిపల్ కమిషనర్ లాగిన్ లలో ఎటువంటి లోపాలు దొర్లకుండా సూపర్ చెక్ ను పూర్తిచేయాలని ఆదేశించారు. ఒక కుటుంబానికి ఒకటే ఇల్లు కేటాయించేందుకు గాను ఏఐ, జియో ట్యాగింగ్ ద్వారా డీడూప్లికేషన్ చేయాలని సూచించారు. అలాగే ఏమైనా పొరపాట్లు ఉంటే పీడీ హౌసింగ్ కు పంపించాలని, వివరాలను సరిదిద్దేందుకు ఎడిట్ ఆప్షన్ కల్పించినట్లు వివరించారు. అదే విధంగా గ్రామ సభల నిర్వహణకు యాక్షన్ ప్లాన్ ను తయారు చేయాలని, గ్రామ సభలకు ఆర్ఐ, ఏఈఓ, పంచాయతీ కార్యదర్శి బృందంగా ఏర్పడాలని, వార్డు సభలకు వార్డు అధికారి, డిప్యూటీ తహసీల్దార్, ఏఈ బృందంగా ఉండాలని, 4 (లేదా) 5 గ్రామాలకు కలిపి క్లస్టర్ వారీగా ఎంపిడిఓ, తహసీల్దార్, సూపరింటెండెంట్ సమన్వయ బృందంగా నియమించాలని సూచించారు. ఈ మొత్తం సంక్షేమ పథకాల ప్రక్రియలు మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ ప్రక్రియకు సరిపడా కంప్యూటర్ లను ఏర్పాటు చేయాలని, డేటా ఎంట్రీ ఆపరేటర్ లను అందుబాటులోకి తీసుకోవాలని, ప్రతి క్లస్టర్ వారీగా ఒక సిస్టమ్ ఉండాలన్నారు. అలాగే ఫీల్ వెరిఫికేషన్ ప్రతులను, గ్రామ సభల తీర్మాన ప్రతులను సురక్షితంగా, ఎంతో జాగ్రత్తగా భద్రపరచాలని సూచించారు. సమీక్షలో జనగామ, ఘనపూర్ (స్టేషన్) ఆర్డీవోలు గోపీరామ్, వెంకన్న, యూనిట్ 1, 2ల స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమాన్ నాయక్, ఏఓ మన్సూర్, డీఆర్డీఏ వసంత, డీపీఓ స్వరూప, డీఏఓ రామారావు నాయక్, డీసీఎస్ఓ సరస్వతి, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఏడీ సర్వే అండ్ ల్యాండ్స్ మన్యంకొండ, అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, మునిసిపల్ ప్రత్యేక అధికారులు, అన్ని మండలాల ఎంపిడిఓలు, ఎంఏఓలు, డిప్యూటీ తహసీల్దార్ లు, ఆర్ఐలు, ఏఈఓలు, సర్వేయర్ లు, పంచాయతీ కార్యదర్శులు, పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాల అమలుకు అధికారులు అంకిత భావంతో పనిచేయాలి

**లబ్ధిదారుల ఎంపిక అనేది నిరంతర ప్రక్రియ**

**పరకాల మున్సిపల్ కమిషనర్ కె.సుష్మ**






పరకాల, జనవరి 15 మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వ పథకాల అమలుకు అధికారులు అంకితభావంతో పనిచేయాలని పరకాల మున్సిపల్ కమిషనర్ కే సుష్మ అన్నారు. బుధవారంరాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల వంటి కీలకమైన నాలుగు సంక్షేమ పథకాల అమలును జనవరి 26న ప్రారంభించనున్న నేపథ్యంలో పరకాల మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ సుష్మ మాట్లాడుతూ నోడల్ అధికారుల పర్యవేక్షణలో నియమించిన వార్డు ప్రత్యేక అధికారులు, బృందాలు సానుకూల దృక్పథంతో, నిబద్ధతతో పనిచేయాలని పేర్కొన్నారు. వార్డు సభలను పక్కాగా నిర్వహించాలని, ఈ నెల 16 నేటి నుంచి 20 వరకు చేపట్టే క్షేత్రస్థాయి సర్వే లో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అత్యంత జాగ్రత్తగా ఈ ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలన్నారు. ఈనెల 21 నుంచి 25 వరకు నిర్వహించే వార్డు సభలు పక్కాగా జరిగే విధంగా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని, డేటా ఎంట్రీ లో తప్పులు దొర్లకుండా చూడాలని, ఫ్లెక్సీ లు, మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసుకోవాలని పేర్కొన్నారు. వార్డు సభల్లో వచ్చే ఫిర్యాదులపై స్వీకరించాలని, వార్డు సభల నిర్వహణ తేదీలను ఆయా వార్డులో ముందస్తుగా విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం నందు ఉద్యోగులకు దిశా నిర్దేశం చేసి కమీషనర్ మాట్లాడుతూలబ్ధిదారుల ఎంపిక అనేది నిరంతర ప్రక్రియ అని, ప్రజాపాలనలో దరకాస్తూ చేసుకొని వారి వివరములు సేకరించి దరఖాస్తు లు మరలా స్వీకరించి తదనుగుణంగా ఆయా పథకాల క్షేత్ర స్థాయిలో సర్వే, పరిశీలన కొరకు నియమించిన బృందాలు అత్యంత పారదర్శకంగా జవాబుదారీగా నిర్వహించాలని అన్నారు. మున్సిపల్ పరిధిలో నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్ల సర్వే గురువారం సాయంత్రం లోగా పూర్తి కావాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనలను తూచ తప్పకుండా పాటిస్తూ లబ్ధిదారుల ఎంపిక నిమిత్తం పరిశీలన జనగాలని, అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# భక్తుల జోరు...జాతర హోరు...

గీసుగొండ జనవరి15 మేజర్ న్యూస్ (సూర్య): శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి గోవిందా...గోవిందా నామస్మరణతో జాతర ప్రాంతం భక్తజనంతో మారుమ్రోగింది.కొండకు ఎటు చూసినా జనమే జనం ప్రభంజనంలా భక్తులు మొక్కులు చెల్లించుకునేందుకు తరలి రావడంతో గీసుగొండ శ్రీ లక్ష్మినరసింహస్వామి వెలిగిపోయాడు.జాతర ప్రకృతి అందాల నడుమ కన్నుల పండుగగా, అంగరంగవైభవంగా జరిగింది.గుట్టపై నుండి పకృతి అందాలను





చూసిన భక్తులు పరవశించిపోయారు.ఈ జాతరకు సిద్దిపేట,కరీంనగర్, వరంగల్, మెదక్, హైదరాబాద్,నిజామాబాద్ జిల్లాలతోపాటు ఇతర పట్టణాల నుండి వేలాది సంఖ్యలో భక్తులు జాతరకు తరలివచ్చారు.సుమారు 350 కి పైగా మెట్ల ఎత్తు పై భాగంలో ఉన్న కొండలు ఎక్కి గుట్టపై కొలువుదీరిన శ్రీ లక్ష్మి నరసింహస్వామిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున హాజరై మొక్కులు సమర్పించి,మమ్ములను మా కుటుంబాలను చల్లంగా చూడమని వేడుకున్నారు.ప్రకృతి ఒడిలో వంటలు చేసుకొని కుటుంబ సమేతంగా భోజనాలు చేశారు.గీసుగొండ పోలీసులు ఎప్పటికప్పుడు భక్తుల



దర్శనం తీరును పరిశీలించారు.సంక్రాంతి పండుగ,జాతర ఒకే సమయంలో రావడంతో భక్తుల జోరుతో.. జాతర హోరెత్తిందని చెప్పవచ్చు.కాగా దాతల సహాయంతో గుట్ట వద్ద జరిగిన అభివృద్ది పనులను చూసి భక్తులు ఆలయ కమిటీ నిర్వాహకులను అభినందించినట్లు చైర్మన్ ఏనుగుల సాంబరెడ్డి తెలిపారు.ఆలయ అభివృద్ధికి భక్తులు, దాతలు సహకరించాలని ఆయన కోరారు.

# చెరువు శిఖం స్వాహా!?



## గొర్మిల్లకుంటను చదును చేసి పొలంగా మార్చిన వైనం

## సుమారు రెండున్నర ఎకరాల వరకు ఆక్రమణకు గురి

కాటారం, జనవరి 15, మేజర్ సూర్య న్యూస్: నిన్నటి వరకు అది కుంట.. తెల్లారేసరికి పంటల మారిపోయింది. ఈ విచిత్ర ఘటన మండలంలోని దామరకుంట లో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. కాటారం మండలంలోని దామరకుంట గ్రామంలో గత కొన్ని ఏళ్ల క్రితం నుంచి గొరిమిల్లకుంట ఉంది. ఆయకట్టు రైతులు ఈ కుంటలో ఉండా నీటిని వినియోగిస్తూ పంటలను సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. అయితే, ఈ కుంటకు ఆనుకొని ఉన్న ఓ రైతు ఇదే గ్రామానికి చెందిన చదును చేశాడు. పొలం మాదిరిగా ఏకంగా సుమారు 2.30 ఎకరాల స్థలాన్ని పొలంగా మార్చాడు. ఇది చూసిన గ్రామస్తులు, రైతులు విస్తుపోతున్నారు. ఇదే విషయమై జిల్లా కలెక్టర్ ను కలిసి ఫిర్యాదు చేసేందుకు కొంతమంది రైతులు సమయత్వం అవుతున్నట్లు తెలిసింది. మరోవైపు అటు రెవెన్యూ కానీ ,ఇటు ఇరిగేషన్ అధికారుల కానీ పర్యవేక్షణ పూర్తిగా లోపించిందని ఫలితంగా ఇదే గ్రామం తో పాటు మండలంలోని మరికొన్ని గ్రామాలకు కూడా ఇదే పరిస్థితి నెలకొందనే ఆరోపణలు కూడా వినవస్తున్నాయి అధికారులు అవాక్కయ్యాల ఇంత



తతంగం మండల కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న గ్రామంలో చోటు చేసుకోవడం సర్వత్ర చర్చనీయంశమైంది ఇక అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి మరి..



## అర్హులైన ప్రతి లబ్దిదారునికి ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలి

### పరకాల మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది అంజనేయులు

పరకాల, జనవరి 15, మేజర్ న్యూస్ సూర్య, అర్హులైన ప్రతి లబ్దిదారునికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని పరకాల మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది అంజనేయులు అన్నారు. బుధవారం పరకాల మండల పరిషత్ సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు . తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 26 జనవరి 2025 నుండి ప్రారంభం చేసే రైతు భరోసా , ఇందిరమ్మ అత్మీయ భరోసా, అహార భద్రత కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల గురించి ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల పై అవగాహన కల్పించడం కొరకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ పెద్ది అంజనేయులు మాట్లాడుతూ అర్హులైన ప్రతి లబ్దిదారునికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాలన్నారు. అనంతరం నూతన అహార భద్రత కార్డుల జారీ పై తహశీల్దార్ ఏ. వెంకట భాస్కర్, రైతు భరోసా గురించి మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ వివరించారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పై ఎంపిడిఓ పెద్ది అంజనేయులు ఏపిఓ ఇందిర లు వివరిం చారు. పరకాల మున్సిపాలిటీ పరిధిలో ఉన్న వార్డులలో చేపట్టే వెరిఫికేషన్ గురించి మున్సిపల్ కమిషనర్ సుష్మ వివరించారు. సమావేశంలో గ్రామ పంచాయతి ప్రత్యేక అధికారులు, ఏఈఓలు, ఆర్ఐలు, పంచాయతి కార్యదర్శులు, మున్సిపల్ వార్డు ఆఫీసర్లు, క్లస్టర్ ఆఫీసర్లు, ఫీల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.



### అర్హులందరికి ప్రభుత్వ పథకాలు చేరేలా

# పటిష్ట కార్యాచరణ



**జనవరి 26 నుంచి నాలుగు నూతన పథకాల అమలు**

**16 నుండి 20 వరకు గ్రామ సభలకు జిల్లా ప్రజలు సహకరించాలి**

**జిల్లా ప్రజలు ఎలాంటి అపోహాలను నమ్మొద్దు**

**కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు నెంబర్ 1800 425 7109 ని సంప్రదించి సందేహాలను నివృత్తి చేసుకోవచ్చు**

**జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.**

ములుగు, సూర్యప్రతినిధి జనవరి 15 (మేజర్ న్యూస్): అర్హులందరికి ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు చేరేలా పటిష్ట కార్యాచరణ, 16 నుండి 20 వరకు నిర్వహించనున్న గ్రామ సభలకు జిల్లా ప్రజలు సహకరించేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం నుంచి ప్రారంభించనుందని, వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా పంట వేసినా, వేయక పోయినా అందుతుందని, రైతులు అనవసర అపోహాలు పెట్టుకోవద్దని, రైతు భరోసా పథకానికి ఎటు వంటి పరిమితులు లేవని, వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు 12 వేలు పెట్టుబడి సహాయం ప్రభుత్వం అందిస్తుందని కలెక్టర్ తెలిపారు. భూమిలేని వ్యవసాయ కూలీల కుటుంబాలకు ఏడాదికి 12 వేలు రూపాయలను అందించనున్నట్లు, ఒక్కో విడతకు 6 వేల చొప్పున రెండు విడతలుగా అందించేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ప్రారంభించనుందని, 2023-24 సంవత్సరానికి ఉపాధి హామీ క్రింద పని చేసిన భూమి లేని రైతు కుటుంబాలకు ఈ పథకం వర్తిస్తుందని అన్నారు. జిల్లాలో 20 రోజులు ఉపాధి హామీ కూలీలు గా పని చేసిన కార్మికుల జాబితాను తీసుకొని ఆధార్ కార్డు ట్యాగ్ ప్రకారం పరిశీలిస్తూ భూమిలేని కుటుంబాలను ఎంపిక చేయడం జరుగుతుందని, ఇందిరమ్మ ఇండ్ల సర్వే ద్వారా సొంత భూమి ఉండి ఇండ్లు లేని కుటుంబాల జాబితాను సిద్ధం చేశామని, జనవరి 16 నుండి 20 వరకు గ్రామ సభలు నిర్వహించి అభ్యంతరాలను స్వీకరించడం జరుగుతుందని, అర్హుల జాబితా గ్రామాల వారీగా సిద్ధం చేసిన తర్వాత ఏ గ్రామంలో ఎంత మంది అర్హులకు మొదటి విడత ఇల్లు అందించాలనేది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల ప్రభుత్వ సంక్షేమ పథకాల పై సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శులను, ఎంపిడిఓ లను సంప్రదించి సందేహాలను నివృత్తి చేసుకోవాలని లేదా కలెక్టరేట్లోని కంట్రోల్ రూమ్ నెంబర్ 1800 425 7109 ను సంప్రదించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.




## లబ్ధిదారుల ఎంపిక అత్యంత పారదర్శకంగా జరగాలని

**జిడబ్ల్యూఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడే**

హనుమకొండ, జనవరి 15, మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల ఎంపిక అత్యంత పారదర్శకంగా జరగాలని జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడే అధికారులను ఆదేశించారు. బుధవారం హన్మకొండ నక్కలగుట్ట మున్సిపల్ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జనవరి 26న అమలు చేయనున్న సంక్షేమ పథకాల విధివిధానాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ హన్మకొండ జిల్లా బల్దియా పరిధిలోని డివిజన్లలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న మూడు సంక్షేమ పథకాల క్షేత్ర స్థాయిలో పరిశీలన, వార్డు సభల నిర్వహణపై ఏర్పాటుచేసిన బృందాలు చిత్తశుద్ధితో పనిచేయాలని పేర్కొన్నారు. ఈ నెల 16 నుంచి 20 వరకు చేపట్టే క్షేత్రస్థాయి సర్వే లో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అత్యంత జాగ్రత్తగా పూర్తిచేయాలని, ఈ నెల 21 నుంచి 25 వరకు గ్రామ సభలు పక్కాగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని, వార్డు సభల్లో అందించే అర్జీలను స్వీకరించాలని తెలిపారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని, విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని, ప్రభుత్వ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. సమావేశంలో హన్మకొండ జెడ్పి సీఈఓ, నోడల్ అధికారి విద్యాలత, జిల్లా పౌరసరఫరాల అధికారి కొమురయ్య, ఉప కమిషనర్ రవీందర్, తహశీల్దార్లు, సర్వే బృందాలు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా చేపట్టాలి

**అధికారులు అంకితభావంతో పనిచేయాలి**

**కలెక్టర్ రాహుల్ శర్మ**



భూపాలపల్లి సూర్య,ప్రతినిధి జనవరి 15 మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ నెల 26వ తేది నుండి అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.బుధవారం ఐడిఓసి సమావేశపు హాల్లో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాల అమలుకు లబ్ధిదారుల ఎంపికలో క్షేత్రస్థాయి విచారణ, గ్రామసభలు నిర్వహణపై రెవెన్యూ, పంచాయతి రాజ్, వ్యవసాయ, డిఆర్డీఓ, పౌర సరఫరాలు,గృహ నిర్మాణం,మండల ప్రత్యేక అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జనవరి26వ తేదీ నుండి అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇండ్లకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ విధివిధానాలకు ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో విచారణ, గ్రామసభలు నిర్వహణకు వ్యవసాయ, రెవెన్యూ, డిఆర్డీవి, పంచాయతి రాజ్ శాఖల అధికారులతో టీమ్ లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామ సభలు నిర్వహించి, లబ్ధిదారుల తుది జాబితా ఖరారు చేయాలన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో 16 నుండి 20వ తేది వరకు క్షేత్రస్థాయి విచారణ, 21-24 వరకు గ్రామసభలు నిర్వహించే విధంగా షెడ్యూల్ తయారు చేసినట్లు సూచించారు. జిల్లా,మండల స్థాయి అధికారులు సమన్వయంతో క్షేత్రస్థాయి విచారణ, గ్రామసభలు నిర్వహణలో ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువు లోగా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ నెల 16వ తేదీ నుండి 20వ తేదీ వరకు నిర్వహించనున్న క్షేత్రస్థాయి సర్వేలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పకడ్బందీగా సర్వే ప్రక్రియను నిర్వహించాలని ఆదేశించారు. 21వ తేది నుంచి 24వ తేది వరకు నిర్వహించే గ్రామ సభలు ప్రణాళికాబద్ధంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.16 నుండి గ్రామసభలు నిర్వహణకు వ్యవసాయ, రెవెన్యూ, సర్వేయర్లతో టీములు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తహసీల్దార్, మండల వ్యవసాయాధికారి బాధ్యులుగా ఉంటారని, వారు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో పర్యటించి వ్యవసాయానికి యోగ్యం కాని భూములను ధృవీకరించాలని ఆదేశించారు. ఈ ప్రక్రియ మొత్తాన్ని మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. వ్యవసాయ యోగ్యం కాని భూముల జాబితాను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అత్యంత జాగ్రత్తగా రూపొందించాలని, ఈ జాబితాను గ్రామ సభల్లో ప్రదర్శించడంతో పాటు చదివి వినిపించాలని తెలిపారు.ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, అన్ని మండలాల ఎంపిడిఓలు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ హయాం లోనే గ్రామాల అభివృద్ధి



### మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ దుర్గం రమణయ్య

తాడ్వాయి జనవరి 15మేజర్ న్యూస్ సూర్య: బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలోనే గ్రామాల అభివృద్ధి చెందాయని స్థానిక సంస్థల ఎన్నికల సమన్వయ కమిటీలను మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ దుర్గం రమణయ్య,మాజీ మేడారం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్లు కాక లింగయ్య, రేగ నరసయ్యల ఆధ్వర్యంలో బుధవారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా దుర్గం రమణయ్య మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ హాయంలోనే తాడ్వాయి మండలంలోని కాటాపూర్, బీరెల్లి -రంగాపూర్ గ్రామాల అభివృద్ధి జరిగిందన్నారు.మిషన్ కాకతీయతో అన్నారం పెద్ద చెరువు, పంబాపూర్, బీరెల్లి,నర్సాపూర్ చెరువు ల అభివృద్ధి ,సబ్ స్టేషన్ ఏర్పాటు,నిరు పేదలకు ఇంటి స్థలాలపంపిణీ, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ జరిగిందన్నారు. . పోడు భూములకు పట్టాలు ఇచ్చిన ఘనత బీఆర్ఎస్ పార్టీదేని అన్నారు.గ్రామాల్లో ఓటు అడిగే హక్కు బీఆర్ఎస్ పార్టీకి మాత్రమే ఉందన్నారు. అనంతరం కాటాపూర్ బీఆర్ఎస్ సమన్వయ కమిటీలో దొడ్డి రంజిత్ ,దానక నర్సింగారావు తడక సాయి,ఎస్ డి వహీద్ ,ఇందారపు లాలయ్య మైపతి లక్ష్మీ నర్సయ్య, సాయిరి లక్ష్మీ నర్సయ్య,అప్పాజీ రతన్, తాటి శ్రీను,ఇటికరి కృష్ణ, బీరెల్లి పరిధిలో సమన్వయ కమిటీగా బాసాని రామకృష్ణ ,నూశెట్టి రాము ,బక్క శ్రీను, మెస్సు శ్రీను,పెనక విశ్వనాథం,బాడిష శంకర్ ,ఇర్ప విష్ణు,ఇర్ప ప్రసాద్ సభ్యులతో కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలోమాజీ జెడ్పిటిసి రామ సహాయం శ్రీనివాసరెడ్డి, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు దిడ్డి మోహన్ రావు, సీనియర్ నాయకులు ముంద్రాతి రాజమౌళి,మండల సమన్వయ కమిటీ సభ్యులు గోపెన బోయిన కొమరయ్య జీడి బాబు,పాయం నరసింహారావు, కొండూరి నరేష్ లతోపాటు మాజీ మండల అధ్యక్షులు నువ్వు శెట్టి రమేష్ ,రంగు సత్యం గ్రామ పార్టీ అధ్యక్షులు,సాయిరి లక్ష్మీనర్సయ్య దానుక నరసింగరావు మాజీ సర్పంచులు పుల్లూరి గౌరమ్మ పులి నరసయ్య గౌడ్, మేడిశెట్టి నరసింహయ్య మేడిశెట్టి మల్లయ్య మాజీ ఉపసర్పంచ్, ఎస్ వహీద్, మాజీ మండల కో ఆప్షన్ మెంబెర్ దిల్వర్ ఖాన్ ఇందారపు లాలయ్య, బందెల తిరుపతి, పాలకుర్తి బాబు,పల్లేర్ల మహేశ్వర చారి లంజ పెల్లి వెంకటేష్, దిడ్డి సూర్య, తదితరులు పాల్గొన్నారు.

# హామీలని అమలుపరచని రాష్ట్ర ప్రభుత్వం గద్దె దిగాలి

### భారతీయ జనతా పార్టీ అర్బన్ అధ్యక్షులు గీస సంపత్

భూపాలపల్లి టౌన్ జనవరి 15 మేజర్ న్యూస్ సూర్య: కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 13 నెలలు కావస్తున్నా ఇప్పటివరకు రాష్ట్ర ప్రజల సమస్యల పట్టించుకున్న దాఖలాలు లేవని భారతీయ జనతా పార్టీ భూపాలపల్లి అర్బన్ అధ్యక్షులు గీస సంపత్ కుమార్ అన్నారు. రాష్ట్రంలో కార్మికులు, కర్షకులు, రైతులు, విద్యార్థులు,పేద ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదని అన్నారు. గడిచిన కేసీఆర్ ప్రభుత్వం పై దుమ్ముపోసి గెలిచినటువంటి రేవంత్ సర్కారు సైతం నియంత పోకడలను అవలంబిస్తుందని పేర్కొన్నారు. వెంటనే భూమాతను ప్రారంభించాలని రైతుల ఆదుకోవాలని పేర్కొన్నారు. అదేవిధంగా భూపాలపల్లి పట్టణంలో ప్రధాన రహదారి అగమ్య గోచరంగా తయారై వాహనాలు రాకపోకలకు ఇబ్బందిగా ఏర్పడి ప్రమాదాలు జరిగే పరిస్థితి నెలకొందని కానీ భూపాలపల్లికి సుమారు 15 కిలోమీటర్ల దూరంలోనే టోల్ గేట్లు ఏర్పాటు చేసి అక్రమంగా వసూలు చేస్తున్నట్లు తెలిపారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం సమస్యలపై చొరవ తీసుకొని పరిష్కార మార్గం వైపు ముందు నడవాలని అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు బట్టు రవి,కంబాల రాజయ్య, రాజు నాయక్ ,నాంపల్లి



కుమార్,తాటి కంటి రవికుమార్, మారెళ్ళ సేనాపతి, వాసి కంటి రవి రాథోడ్ బాబురావు, బిక్షపతి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# కనువిందు చేస్తున్న కొంగలు

గీసుగొండ జనవరి 15 మేజర్ న్యూస్ (సూర్య):మండలం లోని 16వ డివిజన్ కీర్తినగర్ లోని పోశమ్మ గుడి ప్రాంతంలోని ఓ చిన్న చెరువు వద్ద చెట్టుపై పక్షులు, కొంగలు సందడి చేస్తున్నాయి.చెట్లపై భారీగా విడిది చేస్తూ,పక్కనే ఉన్న చెరువుల్లో చేపలను వేటాడుతూ సేదదీరుతున్నాయి.ఈ దృశ్యాలు ప్రకృతి ప్రేమికులను కనువిందు చేస్తున్నాయి .

## ఎమ్మెల్యే గండ్ర కు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన పూర్వ విద్యార్థులు



గణపురం రూరల్, జనవరి 15 మేజర్ న్యూస్ సూర్య: భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ను ఆయనతో కలిసి చదువుకున్న చిన్ననాటి స్నేహితులు పూర్వ విద్యార్థులు సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ఫిబ్రవరి నెలలో నిర్వహించే పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి సంబంధించి ఎమ్మెల్యే తో చర్చించారు. ఫిబ్రవరి నెలలో తేదీ నిర్వహిస్తే ఖచ్చితంగా హాజరవుతానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు. అనంతరం పలు విషయాలపై చర్చించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో వైజాగ్ ఎంవీఐ తాళ్లపల్లి రాజన్న, గౌడ్, మారగాని సదానందం గౌడ్, మారగాని శ్రీనివాస్ గౌడ్ తదితరులున్నారు.

## ఓసి త్రీ లారీ డ్రైవర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



గణపురం రూరల్, జనవరి 15 మేజర్ న్యూస్ సూర్య: ఓసి త్రీ లారీ డ్రైవర్స్ అసోసియేషన్ నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా ఎం కనకయ్య, గౌరవ అధ్యక్షులుగా ఎస్ రవి, ఉపాధ్యక్షులుగా శశి కుమార్ ప్రధాన కార్యదర్శిగా బాలకృష్ణ, కార్యదర్శిగా దేవేందర్, కోశాధికారిగా అశోక్, కార్యవర్గ సభ్యులుగా కుమార్ రెడ్డి శ్రీనివాస్ మల్లేష్ వేణు మహేందర్ రావు, సురేందర్, సలహాదారులుగా వంశీ హకీంపాష, రాజులు ఎన్నికయ్యారు.

## తాటి చెట్టు పై నుండి పడి గీతా కార్మికుడికి గాయాలు



గణపురం జనవరి 15 మేజర్ న్యూస్ సూర్య:గణపురం మండల కేంద్రానికి చెందిన పుట్ట సంపత్ గౌడ్ అనే గీతా కార్మికుడు మంగళవారం తాటిచెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు కాలు జారీ కింద పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం సంపత్ సంక్రాంతి పండగ రోజు సాయంత్రం తాటి చెట్టు ఎక్కుతున్న క్రమంలో కాలుకు ఉన్న గుయ్యి జారడంతో కింద పడగా చెయ్యి. కాలు. చాతి కి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో చుట్టుపక్కల వారు 108 వాహనంలో భూపాలపల్లి లోని వంద పడకల ఆసుపత్రి తరలించారు. గాయపడ్డ గీతా కార్మికున్ని ప్రభుత్వం ఆదుకోవాలని గౌడ సంఘం అధ్యక్షుడు మాదాసు రవి. మాజీ అధ్యక్షులు మార్క కుమార్ గౌడ్. మామిండ్ల వెంకటేశ్వర్లు. గౌడ్. ఆరెల్లి శంకర్ గౌడ్. మార్క కొమురయ్య గౌడ్. గౌడ సంఘం కమిటీ సభ్యులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# నేటి నుంచి 20 వరకు సర్వే టీమ్‌ల పర్యటన



స్టేషన్ ఘనపూర్, జనవరి15,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండల పరిధిలోని గ్రామాలలో రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,కొత్తరేషన్ కార్డు జారీ,ఇందిరమ్మ గృహము మొదలగు లబ్ధిదారుల ఎంపిక కొరకు నేటి నుంచి ఈ నెల 20 వరకు ప్రతి రోజు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సర్వే టీమ్ లు పర్యటించి సర్వే చేయడం జరుగుతుందని స్థానిక ఎంపీడీవో విజయశ్రీ బుధవారం తెలిపారు.నేటి16 వతేది రాఘవాపూర్, మీదికొండ,విశ్వనాధపురం,అక్కపల్లి గూడెం,పామునూరు,కొత్తపల్లి గ్రామాల్లో అలాగే 17న చాగల్లు,స్టేషన్ ఘనపూర్, చంద్రు తండా,రంగరాయ గూడెం,నమిలిగొండ,జిట్టిగూడెం,18 న తానేదార్ పల్లి,తాటికొండ,కోమటిగూడెం,19 న శివునిపల్లి,ఇప్పగూడెం,20 న సముద్రాల గ్రామల్లో సర్వే చేయడం జరుగుతుందన్నారు.కావున 4 పథకాలకు సంబంధించిన దరఖాస్తుదారులు తమ ఆధార్ కార్డులు,రైతు పాస్ బుక్కులు,రేషన్ కార్డులకు చెందిన కాగితాలు అందుబాటులో ఉంచుకోవాలని ఎంపీడీవో తెలియజేశారు. శివుని పల్లి గ్రామ ప్రజలకు తెలియజేయునది ఏమనగా ఈనెల 16 నుండి 20 వరకు 1),రేషన్ కార్డులు 2).ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 3).రైతు భరోసా, 4).ఇందిరమ్మ ఇండ్ల గురించి జిల్లా, మండల స్థాయి అధికారులు గ్రామంలో క్షేత్రస్థాయి పరిశీలకు వచ్చుచున్నారు. కావున పై 4 పథకములకు సంబంధించిన దరఖాస్తుదారులు , మీ ఆధార్ కార్డులు, రైతు పాస్ బుక్, రేషన్ కార్డులు తదితర కాగితములు ఏమైనా ఉన్న అన్ని అందుబాటులో ఉంచుకుని అధికారులకు చూపించవలసి ఉంటుంది. 16 నుండి 20వరకు ఉదయం.9:00నుండి సాయంత్రం 5:00వరకు. పంచాయతీ కార్యదర్శి శివునిపల్లి.

# డిపిఓ ను సన్మానించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



తాడ్వాయి జనవరి 15మేజర్ న్యూస్ సూర్య: జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్ ను మండల స్పెషల్ ఆఫీసర్ గా నియమితులైన సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా సన్మానించారు.ఎంపీడీఓ కార్యాలయం లో ఏర్పాటు చేసిన రైతు భరోసా, ఇందిరమ్మా ఆత్మీయ భరోసా,కొత్త రేషన్ కారడ్స్ , ఇందిరమ్మా ఇళ్ళు అవగాహన సమావేశం అనంతరం డిపిఓ దేవరాజ్ హాజరై పలు సూచనలు ఇచ్చారు. అనంతరం వారికీ మర్యాద పూర్వకంగా శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించి సత్కరించారు.ఈ కార్యక్రమంలో తాడ్వాయి మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్,బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎండి ముజఫర్, పిఏసీఎస్ మాజీ చైర్మన్ పాక సాంబయ్య ,మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు రేగ కళ్యాణి,మండల ఉపాధ్యక్షులు ఇప్ప నాగేశ్వర్ రావు,మాజీ సర్పంచ్ మంకిడి నరసింహ రావు,మాజీ ఎంపిటిసి ఇర్సవడ్ల నారాయణ,బీసీ సెల్ మండల అధ్యక్షులు , సింగిల్ విండో డైరెక్టర్ యాషాడపు మల్లయ్య , సింగిల్ విండో డైరెక్టర్లు యానాల సిద్ధి రెడ్డి , లింగచారి,సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చర్ప రవీందర్, మండల నాయకులు సీనియర్ పులి రవి గౌడ్, ఎస్సి సెల్ మండల ఉపాధ్యక్షులు పురుషోత్తం నారాయణ,గ్రామ కమిటీ అధ్యక్షులు పాక రాజేందర్,కోటే నరసింహులు , సిద్దబోయిన శ్రీనివాస్ , మండల నాయకులు రేవూరి వేణుగోపాల్ రెడ్డి , నునవత్ శ్రీను,కొప్పుల కార్తీక్,బండారి చంద్రయ్య,పులి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# టేకుమట్ల ఎస్ఐగా డి సుధాకర్

**నూతన ఎస్ఐ డి సుధాకర్ ను మర్యాదపూర్వం కలిసిన కాంగ్రెస్ నాయకులు**




టేకుమట్ల జనవరి 15 మేజర్ న్యూస్ సూర్య : టేకుమట్ల నూతన ఎస్ఐగా డి సుధాకర్ బుధవారం పదవి బాధ్యతలు చేపట్టారు. గతంలో టేకుమట్ల ఎస్ఐగా పనిచేసిన గోగికారి ప్రసాద్ ఇటీవల బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా టేకుమట్ల నూతన ఎస్ఐ గా పదవి బాధ్యతలు చేపట్టిన డి సుధాకర్ ను టేకుమట్ల మాజీ జెడ్పిటిసి పులి తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు అందరూ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మోతె రాజమౌళి, ఎంపీటీసీల ఫోరం మాజీ మండల అధ్యక్షులు సంగి రవి , సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షులు గునిగంటి మహేందర్



గౌడ్,చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లింగంపల్లి కిరణ్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తోట గట్టయ్య, కూర వెంకట రాజిరెడ్డి, ఏనుగు లచ్చిరెడ్డి, బండి రవి, బిక్కినేని సంపత్ రావు, గంధం సారయ్య, అడగని రామారావు, చింతలపల్లి స్వామి రావు, మారం రామ్ రెడ్డి, లద్దునూరి ఐలయ్య, జంగాపల్లి సారయ్య, బిక్కినేని సర్వోత్తమ్ రావు, ఎలబోయిన రాజేందర్, వంగ ప్రభాకర్, పో న్నమినేని ప్రవీణ్ రావు, బొల్లు సర్వోత్తమ్ రెడ్డి, బోండ్ల మహేష్, ఈర్ల సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# తాటి చెట్టుపైనుంచి పడి కల్లు గీత కార్మికుడికి తీవ్ర గాయాలు




స్టేషన్ ఘనపూర్, జనవరి 15, మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం చాగల్లు గ్రామంలో తాటిచెట్టుపై నుంచి పడి కల్లు గీత కార్మికునికి తీవ్ర గాయలైన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే, గ్రామానికి చెందిన పులి యాకయ్య అనే గీత కార్మికుడు వృత్తిలో బాగంగా తాటి చెట్టు ఎక్కి కల్లు గీస్తున్న క్రమంలో ప్రమాద వశాత్తు కాలుజారి కిందపడి పోయాడు. అది గమనించిన స్థానికులు అతనిని వెంటనే మెరుగైన చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం కు తరలించారు.అక్కడ వైద్యులు పరీక్ష చేయగా బాదితునికి చెయ్యి విరిగడంతో పాటు నడుము వెన్నెముక దెబ్బతిన్నదని తెలిపారు. కావున సంబంధిత అధికారులు, ప్రభుత్వం స్పందించి చికిత్స పొందుతున్న బాదితున్ని అతని కుటుంబాన్ని ఆదుకోవాలని గౌడ సంఘం అధ్యక్షుడు రంగు ప్రభాకర్, ఉపాధ్యక్షుడు వడ్లకొండ విజయ్, కార్యదర్శి రంగు ఎల్లయ్య, వడ్లకొండ నర్సయ్య మాచర్లబిక్షపతి బుధవారం కోరారు.

# ఊరువాడ సంక్రాంతి సందడి

**వివిధ రంగుల**

**ముగ్గులతో నిండిన వాకిళ్లు**

**ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు యువకులు**



భూపాలపల్లి రూరల్, జనవరి 15 మేజర్ న్యూస్ సూర్య: జిల్లా వ్యాప్తంగా సంక్రాంతి పండుగ సంబరాలు ఘనంగా జరిగాయి. భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను సాంప్రదాయబద్ధంగా జరుపుకున్నారు. మూడు రోజుల పండుగ సందర్భంగా మహిళలు యువతులు తమ ఇంటి ముందు ఉన్న వాకిళ్లలో వివిధ రంగులతో అందమైన ముగ్గులను వేసి గొబ్బెమ్మలను పెట్టి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అదేవిధంగా చిన్నారులకు భోగి పళ్ళు



పోస్తూ సాంప్రదాయబద్ధంగా కార్యక్రమాలు నిర్వహించారు. సంక్రాంతి సందర్భంగా ఊరువాడ సందడి నెలకొంది.



# గీసుగొండ మండలంలో దొంగల హల్చల్

### ఒకేరోజు రెండు ఇళ్ళల్లో చోరీ

### తాళం వేసి ఉన్న ఇళ్లను టార్గెట్ చేసిన దొంగలు

### దొంగల కోసం ప్రత్యేక పోలీసు బృందాల గాలింపు

### ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### గీసుగొండ సీఐ ఏ.మహేందర్

గీసుగొండ జనవరి 15 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని గొర్రెకుంట, బొడ్డు చింతలపల్లి గ్రామాల్లో దొంగలు బీభత్సం సృష్టించారు.తాళం వేసి ఉన్న ఇండ్లను టార్గెట్ చేసి చోరీలకు పాల్పడుతున్నట్లు పోలీసులు తెలిపారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం 13వ తేదీన రాత్రి 8:30 గంటల సమయంలో గొర్రెకుంట గ్రామం అపర్ణ కాలనీలో నివాసం ఉంటున్న మిట్టపల్లి పరమేశ్వరి కుటుంబ సభ్యులతో సొంత ఊరూ గోవిందరావుపేట గ్రామం వెళ్ళారు.14వ తేదీన ఉదయం 9 గంటలకు వారి ఇంటి పక్కన ఉన్న





కోగిల సుధాకర్ అనే వ్యక్తి పరమేశ్వరి భర్త సాంబయ్య కు ఫోన్ చేసి మీ ఇంటి తాళం పగలగొట్టి ఉన్నదని సమాచారం ఇవ్వగా వెంటనే వారు ఇంటికి రాగ ఇంటి ముందు గేటు తాళం, ముందటి మెయిన్ డోర్ తాళం పగలగొట్టి ఉందని,ఇంటిలోనికి వెళ్లి చూడగా బెడ్ రూమ్ లో బీరువా పగలగొట్టి అందులోని వస్తువులన్నీ చిందరవందరగా పడి ఉన్నాయని,బీరువాలో ఉన్న 35 గ్రాముల బంగారు ఆభరణాలు దొంగలించారని తెలిపారు.అలాగే బొడ్డు చింతలపల్లి గ్రామానికి చెందిన గంప రవి తన భార్య మంజులకు ఆరోగ్యం బాగా లేనందున 13వ తేదీన ఉదయం ఎంజీఎం ఆసుపత్రికి తీసుకుపోయి చికిత్స చేయించి 14వ తేదీన ఇంటికి రాగా ఇంటి మెయిన్ డోర్ తాళం పగలగొట్టి ఉన్నది.ఇంటిలోనికి ప్రవేశించి చూడగా బీరువా పగులగొట్టి ఉందని,అందులో ఉన్న 54 గ్రాముల బంగారు ఆభరణాలు, 23 తులాల వెండి పట్టీలు,రూ.31వేల రూపాయల నగదు దొంగలించారని బాధితులు ఇచ్చిన పిర్యాదు మెరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ఏ.మహేందర్ తెలిపారు.చోరీ జరిగిన సంఘటన స్థలానికి మామునూరు ఏసిపి తిరుపతి,క్లూస్ టీమ్ సందర్శించి వివరాలు సేకరించినట్లు తెలిపారు.దొంగల కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టినట్లు సీఐ మహేందర్ తెలిపారు.



### బాధిత కుటుంబాలకు

# పరుపాటి పరామర్శ

రాయపర్తి, జనవరి 15(మేజర్ న్యూస్ సూర్య): మండలంలోని కొండూరు గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు,తెలంగాణ ఉద్యమకారులు కర్ర రవీందర్ రెడ్డి మాతృమూర్తి కర్ర అమృతమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా బుధవారం వారి చిత్రపటానికి ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ అధినేత బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి నివాళ్లు అర్పించి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం బురహాన్ పల్లి గ్రామానికి చెందిన దొమ్మటి మౌనిక ఇటీవల గుండె పోటు తో మరణించగా మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా కుటుంబానికి అండగా ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధి సురేందర్ రాథోడ్,ఫౌండేషన్ ప్రతినిధులు, మండల పార్టీ నాయకులు లేతకుల మధుకర్ రెడ్డి, సంధి దేవేందర్ రెడ్డి, గజవెల్లి ప్రసాద్, గొల్లపల్లి రమేష్, గుండాల రవీందర్, తాళ్లపల్లి కుమార్, దొమ్మటి అంజయ్య,బాల యాదయ్య,కప్పల రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా గోదాదేవి రంగనాయక స్వామి కళ్యాణం

### ప్రత్యేక పూజలు చేసిన భక్తులు

ములుగు రూరల్, జనవరి 25 ( మేజర్ న్యూస్ సూర్య) : సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి. మంగళవారం గోదాదేవి రంగనాయక స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. ములుగు లోని శ్రీ సీతారామాంజనేయ స్వామి (శ్రీ క్షేత్రం), కోదండ రామాలయాల్లో ఉత్సవ విగ్రహాలను ఏర్పాటు చేసి కళ్యాణం జరిపించారు. ప్రధాన అర్చకులు సముద్రాల శ్రీనివాసచార్యులు, పొడిశెట్టి శేషు ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. భక్తులు స్వామివారికి నైవేద్యం సమర్పించి, కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ క్షేత్రం ఆలయ అధ్యక్షుడు గండ్రకోట కుమార్, తోట తిరుపతి, కొత్తపల్లి బాబురావు, ఓజ్జల లింగన్న, ఓదెల రమేష్, పైడిమల్ల రంజిత్ కుమార్, సాయి, సుర కిషన్, కోదండ రామాలయంలో చింతలపూడి భాస్కర్ రెడ్డి, ఆవుల ప్రశాంత్ రెడ్డి, వెంకట్ రెడ్డి, చిన్న, బాణాల రాజ్ కుమార్, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.







# అర్హులకే సంక్షేమ పథకాలు



రాయపర్తి, జనవరి 15(మేజర్ న్యూస్ సూర్య):అర్హులకే సంక్షేమ పథకాలు అందేలా చూడాలని మండల స్పెషల్ ఆఫీసర్ ఏ నాగమణి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికపై అధికారులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో ఈనెల 16 నుండి 20 వరకు ఫీల్ లెవల్ లొ వెరిఫికేషన్ జరుతుందని 21 నుండి 25 వరకు రెవెన్యూ గ్రామాల వారీగా సభలు నిర్వహించి గ్రామ సభలో లబ్ధిదారుల ఎంపిక వివరాలను తెలియపరచడం జరుగుతుందని అన్నారు.పతకాల ఎంపిక కోసం 8 టీమ్స్ ను ఏర్పాటు జరిగిందని అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో జి కిషన్, తహసిల్దార్ ఎం శ్రీనివాస్, ఎంపీఓ కూచన ప్రకాష్, ఏవో వీరభద్రం, ఏఈలు శ్రీ ప్రియ,అనుష,వెటర్నరీ డా. శ్రుతి,డా.సుదారాణి, ఏపీవో కుమార్ గౌడ్, ఈసీ ప్రవీణ్, పంచాయతీ కార్యదర్శిలు , వ్యవసాయ విస్తరణ అధికారులు, పిల్ అసిస్టెంట్ లు తదితరులు పాల్గొన్నారు

## గోపనపల్లి దూడ మల్లయ్య స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



పర్వతగిరి (జనవరి 15) సూర్యా న్యూస్: పర్వతగిరి మండల పరిధిలోని గోపనపల్లి గ్రామంలో ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రం శ్రీ దూడ మల్లయ్య స్వామివారిని భోగి,సంక్రాంతి, కనుమ పర్వదినం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారిని దర్శించుకున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు తొలుత ఆలయ అర్చకులు, డప్పు సప్పులు, మంగళ వాయిద్యాలు, కళాకారులు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ని ఘన స్వాగతం పలికారు అనంతరం ఎమ్మెల్యే గారికి స్వామివారి శేష వస్త్రాలతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేయడం జరిగింది...ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బెల్లం రాధిక – రాజు, మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, జిల్లా కిసాన్ జిల్లా అధ్యక్షుడు బొంపల్లి దేవేందర్రావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు మిట్టపల్లి నాగార్జున, మండల గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతి సంప్రదాయాలకు నిదర్శనం ముత్యాల ముగ్గులు



రాయపర్తి, జనవరి 15(మేజర్ న్యూస్ సూర్య):సంస్కృతి సంప్రదాయాలకు ముత్యాల ముగ్గులు నిదర్శనమని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీరాజేందర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హనుమాౌడ్ల ఝాన్సీరాజేందర్ రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ముత్యాల ముగ్గుల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఝాన్సీరాజేందర్ రెడ్డి మాట్లాడుతూ సాంస్కృతిక విలువలు సాంప్రదాయ కళారూపాలను ప్రోత్సహించడం సమాజంలో సానుకూలతను పెంచుతుందని, ముఖ్యంగా మహిళల సృజనాత్మకతకు ప్రోత్సాహం కల్పించడం ద్వారా వారి ఆత్మవిశ్వాసం పెరుగుతుందని వారు అభిప్రాయపడ్డారు.కళారూపాల సంరక్షణ ముత్యాల ముగ్గుల వంటి భారతీయ సంప్రదాయ కళల ప్రాధాన్యతను గుర్తించి, భవిష్యత్ తరాలకు అవగాహన కల్పించడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలకమని వారు పేర్కొన్నారు.సమాజ సేవలో భాగస్వామ్యం హనుమాడ్ల ఝాన్సీరాజేందర్ రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న ఈ ప్రయత్నం ఇతరులకు ప్రేరణగా నిలుస్తుందని, సామాజిక సేవలో అందరూ భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, పాలకుర్తి సోమేశ్వర్ స్వామి ఆలయ చైర్మన్ కృష్ణమాచార్యులు,మాచర్ల ప్రభాకర్,రెంటాల గోవర్ధన్ రెడ్డి కాంచనపల్లి వనజారాణి తదితరులు పాల్గొన్నారు.

## చరవాణి అందజేత




రేగొండ,జనవరి 15,మేజర్ న్యూస్ (సూర్య): మార్గమధ్యలో పోగొట్టుకున్న చరవాణిని తిరిగి బాధితునికి డబ్ల్యూఎస్ఐ దివ్య అందజేశారు. పిసి ప్రవీణ్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని లింగాల కు చెందిన పేరాల శ్రీనివాస్ అనే వ్యక్తి పోగొట్టుకున్న చరవాణిని రేగొండ పోలీసులు బుధవారం బాధితునికి అందజేశారు. వారం రోజుల క్రితం పరకాలకు వ్యక్తిగత పనుల నిమిత్తం పోయి వస్తున్న క్రమంలో తన చరవాణిని పోగొట్టుకోగా పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఎస్ఐ ఎన్ సందీప్ కుమార్ ఆధ్వర్యంలో సీఈఐఆర్ సాంకేతిక పరిజ్ఞానం ద్వారా చరవాణి జాడ కనుక్కొని డబ్ల్యూఎస్ఐ దివ్య చేతుల మీదుగా బాధితునికి అందజేశారు. ఈ మేరకు శ్రీనివాస్ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

## యువత క్రీడల్లో రాణించాలి బహుమతి ప్రధానోత్సవంలో ఎస్ఐ శ్రావణ్ కుమార్



చిట్యాల, జనవరి 15 మేజర్ న్యూస్: గ్రామీణ ప్రాంతాల నుంచి క్రీడాకారులు రాణించి ఎదగాలని స్థానిక ఎస్సై శ్రావణ్ కుమార్ అన్నారు. మండలంలోని గోపాలపురం గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన మండల స్థాయి కబడ్డీ ఆటలు పోటీలు ముగిసాయి. మంగళవారం జరిగిన బహుమతి ప్రధానోత్సవానికి ఎస్సై శ్రావణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గ్రామాల్లోని యువత క్రీడలపై మక్కువ పెంచుకొని రాణిస్తూ గ్రామాల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని అన్నారు. చెడు వ్యసనాల బారిన పడకుండ ఆదర్శంగా ఉండాలన్నారు. అనంతరం గెలుపొందిన కబడ్డీ జట్లకు ప్రథమ బహుమతి గోపాలపూర్ జట్టుకు రూ. 10116/– ద్వితీయ బహుమతి చల్లగరిగ జట్టుకు రూ. 5116, నగదు తో పాటు షీల్ లను అందజేశారు.ఈ కార్యక్రమంలో గొర్రె శశి కుమార్, కాత్రేవులు ఐలయ్య, తీర్థల సుధాకర్, తణుకు శ్రీనివాస్, కోడూరి తరుణ్ వర్మ, కోరుకొప్పుల వెంకటేష్, తౌటు పవన్, పనస చందు, నీలం శాంతి కుమార్, కోడూరి రాజు, కొండ సాయి కిరణ్, నీలం తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉర్సు ఉత్సవాలను సజావుగా నిర్వహించాలి



పర్వతగిరి (జనవరి 15 )సూర్యా న్యూస్ : పర్వతగిరి మండలంలోని అన్నారం షరీఫ్ లో నేటి నుండి ప్రారంభమయ్యే ఉరుసు ఉత్సవాలను సులభంగా నిర్వహించాలని మామునూరు ఏసిపి తిరుపతి అన్నారు.మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఉర్సు సజావుగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని కోరారు.బుధవారం అన్నారం ఉత్సవా ఏర్పాట్లను పరిశీలించారు. ఏర్పాట్లను పరిశీలించిన వారిలో సిఐ రాజగోపాల్ పర్వతగిరి ,ఎస్ఐ భోగం ప్రవీణ్ బోర్డు ఇన్స్పెక్టర్ రియాజ్ ఉన్నారు.

## ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన సామల నర్సయ్య, చిలువేరు సమ్మి గౌడ్



కేసముద్రం,జనవరి 15, మేజర్ న్యూస్ (సూర్య):మకర సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ ను మంగళవారం పద్మశాలి సంఘం మండల మాజీ అధ్యక్షులు సామల నరసయ్య, సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, గోపా డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ కలిసి, మిఠాయి అందజేసి సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే మురళి నాయక్ దంపతులు,కుటుంబ సభ్యులు సుఖ సంతోషాలతో వర్ధిల్లేలా చూడాలని భగవంతుడిని వేడుకున్నారు.వీరి వెంట కొండేటి కళాధర్,పబ్బతి ప్రశాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలలో గెలుపొందిన యువతకుబహుమతులు ప్రధానం చేసినబ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదల్ల యాదవ రెడ్డి



నెల్లికుదురుజనవరి 15 మేజర్ న్యూస్(సూర్య) యువతక్రీడలలో అత్యుత్తమఉత్సాహంకనబరిచారని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదల్ల యాదవరెడ్డి అన్నారు. మండలంలోనివస్త్రాంతండాలోసంక్రాంతి పర్వదినాలను పురస్కరించుకొనిగ్రామ యువకులు నిర్వహించిన కబడ్డీ పోటీలలోవిజేతలుగా నిలిచిన యువకులకుబుధవారంబ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాదవ రెడ్డి కబడ్డీ ట్రోఫీలతోపాటుగానగదు, షీల్డ్ లనుప్రధానం చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూయువకులు క్రీడా స్ఫూర్తితో మరింత ముందుకు సాగుతూగ్రామ కీర్తిని దేశ కీర్తి గా అభివృద్ధి చేయాలనిపిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు గుగులోతు రమేష్ నాయక్,కాంగ్రెస్ బూత్ కమిటీ సభ్యులుజితేందర్,మల్సూర్,కబడ్డీ కమిటీనిర్వాహకులుదేవేందర్ నాయక్,సురేష్ శ్రీనివాస్ ,బాలాజీ,మహేందర్ నాయక్,మధు,తదితరులు ఉన్నారు.

# డిఆర్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా ముగ్గుల పోటీలు








నర్సంపేట, జనవరి 15,మేజర్ న్యూస్ (సూర్య):డి ఆర్ ఆర్ ట్రస్ట్ దాసరిపల్లి వారి ఆధ్వర్యంలో కమ్మపల్లి, దాసరిపల్లి గ్రామంలో ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీల కార్యక్రమంలో కమ్మ పెల్లి గ్రామం నుండి 35 మంది, దాసరపల్లి గ్రామం నుండి 20 మంది మహిళలు పాల్గొని విజయవంతం చేశారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు డి ఆర్ ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బహుమతులను అందజేశారు. కమ్మపల్లి గ్రామం నుండి మొదటి బహుమతి కె. లలిత, రెండవ బహుమతి ఆర్. తేజస్విని, మూడవ బహుమతి భార్గవిలకు బహుమతులను అందజేశారు. దాసరి పల్లి గ్రామం నుండి మొదటి బహుమతి సుదగాని ప్రియాంక, రెండవ బహుమతి వల్లాల దివ్యవాణి, మూడవ బహుమతి బుడగొండ స్ఫూర్తి, అందుకోగా మిగతా 25 మందికి కన్సలేషన్ బహుమతుల ప్రధానం చేశారు. ఈ ముగ్గుల పోటీకి జెడ్జిమెంట్ గా కమ్మ పెల్లి నుండి కోమల భాస్కర్ రెడ్డి మరియు గ్రామంలోని పెద్దలు అయినటువంటి వంగ రవీందర్ ముద్దం రవి, లెక్కల మల్లేష్, భాష పైన మల్లేష్, మెరుగు శ్రీకాంత్, పెండ్యాల బిక్షపతి, వంగ మహేందర్, వంగ కొమురయ్య, సట్ల రాజేందర్, కోరే మల్లేశం, బుడగొండ బిక్షపతి, మరియు గ్రామ పెద్దల సమక్షంలో బహుమతులు వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఈ ప్రోగ్రాంకు ఎంతగానో కష్టపడినటువంటి మేకల రాజేందర్ మరియు డిఆర్ఆర్ ఫౌండేషన్ దాసరి, రాజిరెడ్డి లకు గ్రామ ప్రజలందరు కృతజ్ఞతలు తెలియజేశారు.ఇలాంటి ప్రోగ్రామ్స్ మరిన్ని చెయ్యాలని గ్రామస్తులు తెలిపారు.

## స్వామి వారిని దర్శించుకున్న బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి.





నర్సంపేట, జనవరి 15, మేజర్ న్యూస్ (సూర్య):చెన్నారావుపేట మండలం లింగగిరి గ్రామంలో జరుగుతున్న శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని ప్రజలందరు ఆయురారోగ్యాలలలో అష్ట ఐశ్వర్యాలతో సంతోషంగా వుండాలని కోరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి. అనంతరం ఆలయ కమిటీ మరియు ఆలయ అర్చకులు స్వామి వారి కండువా కప్పి ఆశీర్వచనం అందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ నాయకులు, మండల ముఖ్య నాయకులు, మండల అధ్యక్షులు, పార్టీ నాయకులు, మరియు భారీ ఎత్తున యువకులు పాల్గొన్నారు.

# పతంగులు ఎగరేసిన ఎమ్మెల్యే మురళీ నాయక్





**-సకినాలు తినిపించి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన ఉద్యమకారిని చంద్రలేఖ రామరాజు**

**-వచ్చే సంక్రాంతినాటికి మంత్రిపదవి రావాలి**

**-నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు చెప్పిన మురళీ నాయక్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 15,మేజర్ న్యూస్ (సూర్య ):మానుకోట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సంక్రాంతి సంబరాలు అంబరాన్నం టాయి. మంగళవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, రాష్ట్ర బీసీ నేత శంతన్ రామరాజు సంబురాలు నిర్వహించారు. వచ్చే సంక్రాంతినాటికి ఎమ్మెల్యే మురళీ నాయక్ కు మంత్రిపదవి రావాలని ఫొటోతో రాసి ఉన్న పతంగులను ఎగురవేశారు. అనంతరం తెలంగాణ ఉద్యమకారిణి చంద్రలేఖ రామరాజు, చిన్నారి సాయిసింధు ఎమ్మెల్యే గారికి సకినాలు, గారెలు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మురళీ నాయక్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలంతా పాడిపంటలతో, సుఖసంతోషాలతో ఐకమత్యంతో సంక్రాంతి సంబరాలు జరుపుకోవాల న్నారు. సూర్యుడు ఉత్తరాయణ పుణ్యకాలంలో ప్రవేశించిన ఈరోజు మకరసంక్రాంతి అని అన్నారు. ముఖ్యంగా పంటలు చేతికివచ్చి రైతుల కళ్ళలో నూతనక్రాంతి నింపిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని అన్నారు. నన్ను ఆదరించి ఆశీర్వదించిన జనం కోసం అహర్నిశలూ కృషి చేస్తానన్నారు. వారి జీవన స్థితిగతుల మార్పు కోసంవిద్య, వైద్య, ఆరోగ్య, పారిశుధ్య, ఉపాధి, వ్యాపార రంగాల్లో పురోగాభివృద్ధి కోసం నాప్రయత్నం నిరంతరం కొనసాగుతుందన్నారు. శంతన్ రామరాజు మాట్లాడుతూ రెండున్నర దశాబ్దాలుగా మానుకోట ప్రజలకు సేవాతత్వంతో కూడిన వైద్యసేవలు అందిస్తూ ఎంతోమంది ప్రాణాలు కాపాడిన మంచిమనిషి ఎమ్మెల్యే మురళీ నాయక్ అని కొనియాడారు. వృత్తిపట్ల అంకితభావం, సేవానిరతి కలిగిన మురళీ నాయక్ కు రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కల్పిస్తే ఈప్రాంతం అన్ని రంగాల్లో పురోగాభివృ సాధిస్తుందని ఆకాంక్షించారు. గెలిచిన సంవత్సరంలోనే 360కోట్ల నిధులు నియోజకవర్గానికి వెచ్చించిన ఘనత మురళీ నాయక్ దేనని అన్నారు.వచ్చే సంక్రాంతి నాటికైనా 'మంత్రి"కల నెరవేరాలని నియోజకవర్గ ప్రజలు బలంగా కోరుకుంటున్నారన్నారు. ఈకార్యక్రమంలో చిన్నారి ముత్యాల సాయిసింధుతో పాటు తెలంగాణ ఉద్యమకారుడు ధరంసోత్ నారాయణ్ సింగ్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గోనె శ్యామ్ రావు, కొండి సాయికిరణ్ నేత, పద్మశాలి నాయకులు వేముల వెంకన్న, దొంతు నరేష్, గండ్రాతి మల్లేష్, రావిశెట్టి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఒక ప్రాణాన్ని కాపాడడానికి మన వంతు సహాయం అందిద్దాం

**ఎన్ జీఎఫ్ అధ్యక్షులు యాకాంతం గౌడ్**

**బాధితురాలు సలీమకి లక్ష రూపాయల ఆర్థిక సహాయంఅందించిన ఎన్ జి ఎఫ్ సంస్థ**



నెల్లికుదురు జనవరి15 మేజర్ న్యూస్(సూర్య) ఆపదలోఉన్న ప్రాణాన్ని కాపాడడానికి మన వంతు సహాయం అందిద్దామనిఎన్ జిఎఫ్ సంస్థ అధ్యక్షులు యాకాంతం గౌడ్ అన్నారు.బుధవారం మండలంలోని బ్రాహ్మణకొత్తపెల్లి గ్రామానికి చెందినబాధితురాలు ఎండి సలీమకు ఎం జి ఎఫ్ సంస్థఆధ్వర్యంలోబ్రాహ్మణ కొత్త పెల్లి గ్రామంలోఅధ్యక్షులు యాకాంతం చేతుల మీదుగా లక్ష రూపాయలుఅందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గత కొంతకాలంగా లివర్ వ్యాధితో బాధపడుతుందని,లివర్ మార్పిడికి దాదాపుగా 30 లక్షలుఖర్చు అవుతుందనివైద్యులు తెలపడం తోదిక్కుతోచని స్థితిలోఉన్న కుటుంబానికి ఎన్ జి ఎఫ్ సంస్థ సభ్యులలో ఒకరైనచిధిరాల రాజు అమెరికాలో ఉన్నప్పటికీ50,000పంపించడం అభినందనీయమని అన్నారు.తమకు తెలిసిన వారితో కూడాఎన్ జి ఎఫ్ సభ్యులు సహకారం అందివ్వమనికోరారు.ఈ కార్యక్రమంలో ఎన్ జి ఎఫ్ ప్రతినిధులు ప్రభాకర్ రెడ్డి,శ్రీనివాసాచారి,దిలీప్ కుమార్,చిర్ర వెంకట్,చందు,బొల్లు అశోక్ కుమార్, పెరుమాండ్ల సుమన్,అజయ్ గౌడ్,ఎస్కే అజీమ్, ఉమేష్,శ్రీపాల్,ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పైడిపెల్లి లో ముగ్గులు పోటిల సంబరాలు



వరంగల్ ప్రతినిధి జనవరి15 మేజర్ న్యూస్(సూర్య)పైడిపెల్లి గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీ లను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జన్ను అరుణాకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలను వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు కోరిక మేరకు ఆడపడుచుల్లో సంతోషాన్ని నింపడానికి ఈ ముగ్గుల పోటీలను నిర్వహించడం జరిగిందని జన్ను అరుణాకర్ అన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను జన్ను అరుణాకర్ అందజేశారు.ఈ కార్యక్రమములో పైడిపెల్లి గ్రామ శాఖ ఉపాధ్యక్షులు జన్ను యుగేందర్,ప్రధాన కార్యదర్శి జన్ను అనిల్, లింగం శ్రీను,ఏటికాల సంబయ్య,జన్ను రంజిత్ ఎర్రం రమేష్ ,సందీప్ గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీక ముగ్గుల పోటీలు

### చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ నాగవాణి

### 36 సంవత్సరాలుగా ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయం-ఎస్ ఐ మురళీధర్ రాజ్





కేసముద్రం,జనవరి 15, మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక రంగవల్లుల అల్లికలు అని మహబూబాబాద్ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ నాగవాణి అన్నారు. సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని నటరాజ్ కళానికేతన్ ఆధ్వర్యంలో సోమవారం కేసముద్రం స్టేషన్ లో పట్టణ స్థాయి 'సంక్రాంతి ముగ్గుల పోటీలు' ఘనంగా నిర్వహించారు. ముగ్గుల పోటీ విజేతలకు మంగళవారం సాయంత్రం స్థానిక రామ మందిరంలో నటరాజ్ కళానికేతన్ అధ్యక్షులు చీకటి వెంకట్రాం నర్సయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో విజేతలకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా చైల్డ్ వెల్ఫేర్ చైర్ పర్సన్ నాగవాణి మాట్లాడుతూ.. మహిళలో ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి ముగ్గుల పోటీలు దోహద పడతాయని అన్నారు. ఎస్ ఐ మురళీధర్ రాజ్ మాట్లాడుతూ... గత 36 సంవత్సరాలుగా నటరాజ్ కళానికేతన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినంద నీయం అన్నారు. నటరాజ్ కళానికేతన్ అధ్యక్షులు చీకటి వెంకట్రాం నరసయ్య, ప్రధాన కార్యదర్శి రావుల మురళి మాట్లాడుతూ..ముగ్గుల పోటీలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్న మహిళలు,దాతలు,గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో అతిథులు చిట్యాల ప్రసన్నలక్ష్మి, అర్వపల్లి సైధమ్మ,రామమందిరం అధ్యక్షులు వోలం సత్య నారాయణ, కళానికేతన్ ఉపాధ్యక్షులు నాగన బోయిన వేంకటేశ్వ ర్లు,కోశాధికారి కుర్న హరినాథ్, కళానికేతన్ సలహా దారులు పులిగిల్ల రాములు తో పాటు నల్ల కిరణ్ కుమార్, రేణిగుంట్ల సుధాకర్,జక్కుల కృష్ణ, వేల్పుల రేవంత్, గుల్లేపల్లి రాజేష్,మహమ్మద్ రఫీ, పాటు పలువురు మహిళా మణులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. కాగా కేసముద్రం పట్టణాన్ని పెద్దబజార్, లక్ష్మీ నగర్, మార్కెట్ బజార్, కిష్టాపురం నాలుగు విభాగాలుగా చేసి ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. న్యాయ నిర్ణయితలుగా పెద్ద బజారుకు లెంకల సంతోష్ రెడ్డి, రమేష్, మార్కెట్ బజారుకు రేణిగుంట్ల సుధాకర్ ,నల్ల రుత్విక్ సుమన్,కిష్టాపురం కు పాషా, లక్ష్మణ్, లక్ష్మీ నగర్ కు కుమార్, సుభాష్ వ్యవహరించారు. విజేతలు... పెద్ద బజార్ ప్రథమ బహుమతి విజేత నాగనబోయిన సృష్టి యాదవ్, ద్వితీయ బహుమతి బోజనపల్లి సుప్రజ, తృతీయ బహుమతి నల్ల ప్రతిభ, మార్కెట్ బజార్ లో ప్రథమ బహుమతి దాసరి మణి, ద్వితీయ బహుమతి రాపాక సుమలత, తృతీయ బహుమతి శివరాత్రి శివ లక్ష్మి, కిష్టాపురంలో ప్రథమ బహుమతి వేల్పుల తేజశ్రీ, ద్వితీయ బహుమతి భోగోజు సరిత, తృతీయ బహుమతి తీగల పద్మ ,లక్ష్మీ నగర్ లో ప్రథమ బహుమతి రేణుకుంట్ల హరిణి , ద్వితీయ బహుమతి తోట జమున, తృతీయ బహుమతి పొదిల శిరీష, గెలుపొందారు.

## జనవరి 25న సిపిఐ శతాబ్ది ఉత్సవాల సభను జయప్రదం చేయండి






### సిపిఐ పట్టణ విస్తృత కౌన్సిల్ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారధి పిలుపు.

మహబూబాబాద్ టౌన్, జనవరి 15, మేజర్ న్యూస్(సూర్య): భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మహబూబాబాద్ పట్టణ విస్తృత కౌన్సిల్ సమావేశం రేషపల్లి నవీన్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారధి మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆవిర్భవించి వంద సంవత్సరాలు అవుతున్న సందర్భంగా జనవరి 25న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో వేలాది మందితో సిపిఐ శతాబ్ది ఉత్సవాల సభను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. దేశంలో 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఏకైక పార్టీ సిపిఐ అన్నారు. నాటినుండి నేటి వరకు నిత్యం దేశంలో ఉన్న ప్రజల కోసమే సిపిఐ పోరాడుతుందని పేర్కొన్నారు. జిల్లా నలుమూలల నుండి 5,000 మందితో ఈనెల 25న జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అదే రోజు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తి చిహ్నం మరియు రైతాంగ సాయుధ పోరాట వీరుడు మానుకోట తొలి ఎమ్మెల్యే తీగల సత్యనారాయణ విగ్రహం ఆవిష్కరిస్తున్నట్లు వారు పేర్కొన్నారు . ఈ ఆవిష్కరణ కార్యక్రమానికి మరియు బహిరంగ సభకు సిపిఐ రాష్ట్ర నేతలు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. ఈనెల 25న జిల్లా కేంద్రంలో జరుగుతున్నటువంటి ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి వేలాదిమంది సిపిఐ శ్రేణులు సానుభూతిపరులు శ్రేయోభిలాషులు పాల్గొని జయప్రదం చేయాలని బి విజయ సారధి పిలుపునిచ్చారు
ఈ సమావేశంలో సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి పెరుగు కుమార్ రేషపల్లి నవీన్ చింతకుంట్ల వెంకన్న మామిళ్ల సాంబలక్ష్మివెలుగు శ్రావణ్ జలగం ప్రవీణ్ ఆబోతు అశోక్ వంకాయలపాటి చిరంజీవి మంద శంకర్ ఈరోజు పద్మ హర్షవర్ధన్ మైస శ్రీనివాస్ తోట రమేష్ కీసర ప్రవీణ్ రెడ్డి కూరాకుల పాల్ బల్లెం శ్రీకాంత్ మెతుకు కుమార్ బాలు ఏసోబు వికాస్ వెంకటేష్ మల్లికార్జున్ డి రమేష్ ఐలయ్య రాగం మల్లయ్య, బానోతు ప్రవీణ్ ఓం ప్రకాష్ కొమ్ము యాకయ్య అనిల్ నాగేంద్రబాబు లక్ష్మీ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## గండి శ్రీనివాస్ జన్మదిన వేడుకలలో పాల్గొన్న మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి

కేసముద్రం,జనవరి 15, మేజర్ న్యూస్ (సూర్య):కేసముద్రం మండలం కల్వల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గండి శ్రీనివాస్ గౌడ్ జన్మదిన వేడుకలు బుధవారం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి పాల్గొని శ్రీనివాస్ కు శుభాకాంక్షలు తెలిపి,ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో లింగాల పిచ్చయ్య, గంట అశోక్ రెడ్డి, సింగంశెట్టి ఏకాంతం, బొగ్గుల శరత్ తదితరులు పాల్గొన్నారు.



## మర్రిపల్లి గ్రామంలో సంక్రాంతి సంబరాలు








నర్సంపేట, జనవరి 15,మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ జిల్లా దుగ్గొండి మండలంమర్రిపల్లి గ్రామం లో కన్నుల పండుగగా వేడుకలు జరుపుకున్నారు .ముగ్గుల పోటీలు, ఎద్దుల బండి పోటీలు, స్లో బైక్ రైసింగ్. లాంటి పోటీలే కాగా మన మరెన్నో కార్యక్రమాల నిర్వహించారు, పోటీలో గెలుపొందిన విజేతలకు కీర్తిశేషులు సంజీవరెడ్డి జ్ఞాపకార్థంతో తన కుమారుడు పొన్నాల గణేష్ శాలువతో సత్కరించి షీల్డ్ అందజేశారు.విజేతలుగా ఎడ్ల బండ్ల పోటిలో విజేత ముద్దం మైపాల్ , బైక్ రైసింగ్ విజేత సిద్దు ముగ్గుల పోటీలో విజేతలు ,రాధారపు కావేరి ,కుస రజిని తాడు లాగుట విజేత గా వంగ ఎట్టన్న వాళ్ళ టీం గెలుపొందారు.ఈ కార్యక్రమానికి గ్రామస్తులు అందరూ పాల్గొన్నారు .

# అలరించిన ముత్యాల ముగ్గులు











### వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారిచే బహుమతుల ప్రధానం

### వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ గవర్నర్ వేమిశెట్టి కిషోర్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

### జై వాసవి జై జై వాసవి

మహబూబాబాద్ టౌన్, జనవరి 15, మేజర్ న్యూస్(సూర్య):సంస్కృతి సాంప్రదాయాలు కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని నేటి ఆధునిక యుగంలో సాంకేతిక పరిజ్ఞానంతో పాటు ఆధునీకరణ పెరగడంతో ఆచార సంప్రదాయాలు కొంత మేరకు వెనుకబడ్డాయని దీనిని దృష్టిలో పెట్టుకొని మన దేశ సంస్కృతి సంప్రదాయాలు ఆచారాలు వ్యవహారాలు పెంపొందించే లక్ష్యంగా వాసవి క్లబ్ మహబూబాబాద్ ముందడుగు వేస్తుందని వాసవి క్లబ్ వన్ జీరో వన్ ఎ డిస్ట్రిక్ట్ గవర్నర్ వేమిశెట్టి కిషోర్ కుమార్ అన్నారు పవిత్ర సంక్రాంతి పండుగను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని వాసవి క్లబ్ మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని కొన్ని బజార్లు కలియతిరిగి చక్కగా సృజనాత్మకతో కూడుకున్న మంచి సందేశాన్ని ఇచ్చే ముగ్గులకు విశేషమైన అశేష బహుమతులను డిస్టిక్ గవర్నర్ 101ఏ వేంశెట్టి కిషోర్ కుమార్ మరియు



వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ రీజియన్ చైర్మన్ వేమిశెట్టి కిరణ్ కుమార్ బహుమతులు అందజేయడం జరిగింది కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ప్రెసిడెంట్ కర్లపాటి హరి ప్రసాద్ రావు , సెక్రటరీ వొల్లాల సాయి కృష్ణ,కోశాధికారి మిత్తింటి ఉపేందర్, ఇమ్మడి రవికుమార్, సోమ శ్రీను బొడ్ల కామేష్, చీదర కిషోర్ కుమార్, ప్రభాకర్, శోభన్ బాబు, చల్ల రామ్మూర్తి, లక్ష్మీ కాంతారావు, మరియు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# నగరాన్ని తలిపిస్తున్న అజ్జు ఫుడ్ కోర్ట్





**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యూత్ ప్రధాన**

**కార్యదర్శి కుంజ సూర్య**

**గూడూరు సి ఐ బాబురావు**

కొత్త గూడ జనవరి 15 (మేజర్ న్యూస్ (సూర్య) నగరానికి ఏమాత్రం తగ్గకుండా హంగులు ఆర్బాటలతో వినియోగదారులకు సౌకర్యవంతంగా రుచికరమైన ఏర్పాట్లతో మదిని మరిపిస్తుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి కుంజ సూర్య అన్నారు. కొత్తగూడ మండల కేంద్రంలో నూతనంగ ఏర్పాటు చేసిన అజ్జు ఫుడ్ కోర్ట్ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కుంజ సూర్య, గూడూరు సీఐ బాబురావు విచ్చేసి రిబ్బన్ కట్ చేసి స్టాల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల స్థాయిలో నగరాన్ని తలపించే విధంగా ఏర్పాటు చేసిన ఫుడ్ కోర్ట్ ఏర్పాట్లలో గాని రుచులలో గాని ఏమాత్రం తగ్గకుండా వచ్చిన వినియోగదారులకు మంచి రుచులతో మనస్సు మైమరిచి పోయేలా ఉందని ఇదివరకు ఇక్కడ దొరకనటువంటి కొత్త కొత్త రకాల పదార్థాలతో ఏర్పాటు చేయడం అభినందనీయం అని అన్నారు.

పల్లె ప్రాంతాలు అయిన కూడా కొత్తగా ఆలోచించి వినియోగదారులకు అన్నివిధాలుగా అందుబాటులో తీసుకువస్తే అవసరాలతో పాటు ప్రాంతం కూడా అభివృద్ధికి బాటలు వేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం లో కొత్తగూడ, గంగారం ఎస్సైలు కుశకుమార్,రవికుమార్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య,సీనియర్ నాయకులు లావణ్య వెంకన్న,సర్పంచ్ మల్లెల మల్లెల రణధీర్,నర్సంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమేష్,మాజీ ఎంపీటీసీ సాలూకి సురేష్,సహస్ర ఫౌండేషన్ సి ఈ ఓ పవన్,బిక్షపతి,తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా స్ఫూర్తితో ఆటల ముగ్గుల పోటీలను, గెలుపోటములుగా తీసుకోవాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్



మహబూబాబాద్ టౌన్, జనవరి 15, మేజర్ న్యూస్(సూర్య): మహబుబూబాద్ మున్సిపాలిటీ గుమ్ముదూరు 29వ వార్డులో సూర్ణపు సావిత్రమ్మ స్మారకార్థం ఐద్వా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ముగ్గుల పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ ముగ్గుల పోటీ బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ఐద్వా మహిళా సంఘం పట్టణ నాయకురాలు బోయిన సునీత అధ్యక్షతన జరిగింది. ఈ సభకు ముఖ్యఅతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ పాల్గొని ప్రసంగించినారు క్రీడా స్ఫూర్తితో ఆటల ముగ్గుల పోటీలను గెలుపోటములుగా తీసుకోవాలని తెలిపినారు. సంక్రాంతి పండుగ అంటే ప్రకృతి పండుగని పల్లె పండుగల పరిగణిస్తారని అన్నారు. శ్రమైక జీవన కృషితో పాడి పంటలు ఇళ్ల లోగిల్లలో దాన్యపు రాశుల ముంగిల్లా లో జరుపుకునేది సంక్రాంతి పండుగ అని తెలిపినారు ఈ కార్యక్రమంలో ఐద్వ మహిళా సంఘం జిల్లా కార్యదర్శి గాడిపల్లి ప్రమీల పట్టణ కార్యదర్శి బానోతు సీతారాం నాయక్ యస్ మల్లారెడ్డి కుర్ర మహేష్ రావుల రాజు ముగ్గుల పోటీల నిర్వాకులు బేతమల్ల విజయలక్ష్మి నూనె శ్రీనివాస్ మట్టి నరేష్ మహిళా సంఘం నాయకులు ముల్క వసంత జక్కుల శ్రీవాణి యనమల శ్రావణి కొచ్చర్ల వసంత పులి ఉమా శిరీష రేణుక రాజ్యలక్ష్మి పాల్గొని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా గోగుల ఐలేష్ దైద సురేందర్ నాథ్ పాల్గొని జడ్జిమెంట్ చేసినారు. ఈ ముగ్గుల పోటీల్లో విజేతలుగా మొదటి బహుమతి సూర్ణపు శైలజ గారు, 2వ బహుమతి అంగన్వాడి టీచర్ నాగమణి ,3వ బహుమతి యనమల శ్రావణి ఐదు కన్సోలేషన్ బహుమతులు ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు అందించినారు. ఇంకా ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు బానోతు వెంకన్న మాల కుల పెద్దమనిషి రిటైర్డ్ రైల్వే ఎంప్లాయ్ సుర్నపు ముత్తయ్య రాయికంటి లక్ష్మయ్య నీరుడు జంపయ్య సుర్ణపు రాజు తదితరులు పాల్గొన్నారుఉత్సాహపూరితంగా బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించినారు

# ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలో కార్పొరేట్ స్థాయి విద్య.






## ప్రభుత్వ గురుకులాల్లో చేరండి విద్యవంతులై విజేతలు గా నిలవండి

### ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్

మహబూబాబాద్ టౌన్, జనవరి 15, మేజర్ న్యూస్(సూర్య):మహబూబాబాద్ పట్టణ కేంద్రం లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే డా భూక్యా మురళి నాయక్ ప్రభుత్వ గురుకులాల్లో 5,6,8,9వ తరగతుల ప్రవేశానికై దరఖాస్తు కు సంబంధించిన ఎంట్రెన్స్ టెస్ట్ కి సంభందించిన పోస్టర్ నీ రిలీజ్ చేసిన ఎమ్మెల్యే డా.మురళీ నాయక్ఈ సందర్భంగా మాట్లాడుతూ మారుమూల గ్రామాలలో పల్లెల్లో తండలలో ఉన్న పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలన్న లక్ష్యం తో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న తీసుకున్న ఒక బృహత్తర కార్యక్రమం అంతేకాకుండా విద్యార్థులకు హాస్టల్ లో డైట్ చార్జీలను పెంచి విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో విద్య తో పాటు వారికి అయ్యే ఖర్చులను పెంచి విద్యార్థులను చైతన్యం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ కి మనం అందరం కలిసి అండగా ఉందం అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నా.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట జిల్లా కేంద్రంలో ఉన్న అన్ని గురుకులాల ప్రిన్సిపల్స్ మరియు పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా చెన్నకేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి దర్శించుకున్న నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



నర్సంపేట, జనవరి 15, మేజర్ న్యూస్ (సూర్య):చెన్నారావుపేట మండలం లింగగిరి గ్రామంలో మంగళవారం రోజున శ్రీ లక్ష్మీ చెన్నకేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల పాల్గొని స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి.అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు ఎమ్మెల్యే మాధవరెడ్డి ,వారి కుమారుడు అవియుక్త్ రెడ్డి కి ఉత్సవ కమిటీ సభ్యులు స్వామి కండువా కప్పి వేదమంత్రాలతో ఆశీర్వచనం అందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గం తో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని పంటలు సమృద్ధిగా పండాలని ఆర్థిక అభివృద్ధి జరగాలని కోరారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ నాయకులు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పల్లెల్లో సంక్రాంతి సంబరాలు





**- పట్నం నుంచి పల్లెలకు చేరిన**

**ప్రజలతో కిట కిటలాడిన గ్రామాలు**

**- సంక్రాంతి సందర్భంగా ఎడ్ల బండ్ల ఊరేగింపు**

**- ఉత్సాహంగా పాల పొంగలి చేసిన మహిళలు**

తరిగొప్పుల మేజర్ న్యూస్ (సూర్య)తరిగొప్పుల మండల వ్యాప్తంగా సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. పట్నాల నుండి సొంత గ్రామాలకు చేరిన యువకులు యువత ప్రజలతో గ్రామాలు కిట కిటలాడాయి.యువకులు పిల్లలు గాలి పటాలు ఎగరేస్తూ... మహిళలు ముగ్గుల తో గొబ్బెమ్మలతో అందంగా వాకిలి మొత్తం అందంగా ముస్తాబయ్యాయి కనుమరుగు అవుతున్న సంప్రదాయాలు ప్రతిబింబించేలా ఇంటి లోగిలలో నవధాన్యాల మధ్యలో పాల పొంగలి నిర్వహించి నవ ధాన్యాలు ప్రత్యేక పూజలు నిర్వహించి యువతులకు సంప్రదాయాల గురించి వివరించారు.అనంతరం గ్రామ సంప్రదాయం ప్రకారం సాయంత్రం పూజలు నిర్వహించి ఎడ్ల బండ్లల ఊరేగింపు నిర్వహించారు. అనంతరం వాహన ఊరేగింపులు నిర్వహించి మండల ప్రజలు ఆనందోత్సాహాలతో మధ్య సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు.న్నకేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల పాల్గొని స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి.అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు ఎమ్మెల్యే మాధవరెడ్డి ,వారి కుమారుడు అవియుక్త్ రెడ్డి కి ఉత్సవ కమిటీ సభ్యులు స్వామి కండువా కప్పి వేదమంత్రాలతో ఆశీర్వచనం అందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గం తో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని పంటలు సమృద్ధిగా పండాలని ఆర్థిక అభివృద్ధి జరగాలని కోరారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ నాయకులు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా సంక్రాంతి వేడుకలు

తరిగొప్పుల మండలంలోని అన్ని గ్రామాలలో సంక్రాంతి వేడుకను ఘనంగా నిర్వహించుకున్నారు మహిళలు వివిధ రకాల పిండివంటలు తయారు చేశారు మంగళవారం మహిళలు చిన్నారులు తమ తమ ఇంటిముందు రంగవల్లులు వేసి భోగి వంటలు నిర్వహించారు మండలంలోని మండల కేంద్రంతోపాటు నర్సాపూర్ గ్రామాలలో ఎడ్లబండ్లతో గ్రామాలలోని దేవాలయాల చుట్టూ ఆనాదిగా వస్తున్న ఆచారం దానిలో భాగంగా మండల కేంద్రంలో మంగళవారం రోజున సాయంత్రం ఎడ్ల బండ్లను అందంగా ముస్తాబు చేసి మేల తాళాలు డప్పు వాయిద్యాలతో గ్రామాలలోని ఆలయాల చుట్టూ ఐదు ప్రదర్శనలు చేయడం వల్ల పశుసంపద తో పాటు కుటుంబం చల్లగా ఉండి పాడిపంటలు సమృద్ధిగా పండుతాయి అని ప్రజల యొక్క విశ్వాసం .







# మానసిక దివ్యాంగులతో సంక్రాంతి ఉత్సవాలు జరుపుకున్నఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి





### మానసిక దివ్యాంగుల అభ్యున్నతికి పాటుపడాలి
### ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట, జనవరి 15,మేజర్ న్యూస్ (సూర్య):హన్మకొండ జిల్లా బాలసముద్రంలోని మల్లికాంబ మనో వికాస కేంద్రంలో నేడు సంక్రాంతి ఉత్సవాలను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి , వారి కుమారుడు దొంతి అవియుక్త్ రెడ్డి, వారి కూతురు దొంతి అనన్యరెడ్డి తో కలసి మానసిక దివ్యాంగులతో సంక్రాంతి వేడుకలను జరుపుకున్నారు. దివ్యాంగులు హరిదాసుల పద్యాలు, చిన్నారుల విన్యాసాలు, తిలకించి వారికి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ మల్లికాంబ మనోవికాస్ కేంద్రానికి విద్యుత్ సౌకర్యం కల్పించడంతో పాటు దివ్యాంగులకు కావలసినటువంటి పరికరాలను అందిస్తామని, నిరంతరం వారికి కావాల్సిన బియ్యంతో పాటు నిత్యవసరాలు అందిస్తామని పిల్లల ఆరోగ్యం పట్ల వైద్యుల సౌకర్యాన్ని కూడా కనిపిస్తామని అన్నారు.

# ఎడ్ల బండి రథం నడిపిన వరంగల్ సీపీ



భీమదేవరపల్లి, జనవరి 15(మేజర్ న్యూస్ సూర్య):ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన కొత్తకొండ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. సంక్రాంతి పర్వదినం సందర్భంగా మంగళవారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, కోడె మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా సీపీ కుటుంబ సభ్యులతో కలిసి రంగుల రత్నాలు ఎక్కి చక్కర్లు కొడుతూ ఉత్సాహంగా గడిపారు. ఎడ్ల బండి రథం నడుపుతూ గుడి చుట్టూ ప్రదక్షిణలు చేశారు. జాతరకు వచ్చిన భక్తులతో మాట్లాడి, క్యూలైన్ల వద్ద బందోబస్తును పరిశీలించారు. ఇందులో ఖాజీపేట్ ఏసిపి తిరుమల్, ఎల్కతుర్తి సీఐ పులి రమేష్, ధర్మసాగర్ సీఐ ప్రవీణ్ కుమార్, మడికొండ సిఐ కిషన్, ముల్కనూర్ ఎస్సై సాయిబాబు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# కనుమ పండుగ వేడుకల్లో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



వరంగల్ ప్రతినిధి జనవరి15 మేజర్ న్యూస్(సూర్య)సంక్రాంతి పండుగ సందర్భంగా లక్ష్మీపురం క్యాంప్ కార్యాలయంలో కనుమ పండుగ వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఘనంగా జరుపుకున్నారు.పండుగ లో మెరిసే రంగువల్లులు తెలుగుదనాన్ని తట్టి లేపే బంగారు తల్లులు, బసవన్నల ఆటపాటలు సంక్రాంతి సరదాలు ఈ కనుమ మీకు కమ్మని అనుభూతులను అందించాలని కోరుకున్నారు.అనంతరం కేఆర్ నాగరాజు తన గ్రామం మామునూర్ లక్ష్మిపురం నివాస క్యాంపు కార్యాలయం లో కనుమ పర్వదినం సందర్భంగా గోవులకు పండ్లు, ధాన్యాలు తినిపించి నిజమైన పండుగ వాతావరణం ఉట్టీపడేలా చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### కేసముద్రంలో అక్రమంగా రవాణా చేస్తున్న గంజాయి పట్టివేత
### రూ.1.25 లక్షల విలువైన గంజాయి సీజ్
### కారు, రెండు సెల్ ఫోన్లు స్వాధీనం
### పోలీసులను అభినందించిన జిల్లా ఎస్పీ



కేసముద్రం, జనవరి 15, మేజర్ న్యూస్ (సూర్య):కేసముద్రంలో అక్రమంగా రవాణా చేస్తున్న రూ.1.25 లక్షల విలువైన గంజాయిని పోలీసులు పట్టుకున్న సంఘటన బుధవారం చోటు చేసుకుంది. కేసముద్రం పోలీస్ స్టేషన్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య తెలిపిన వివరాల ప్రకారం... నమ్మదగిన సమాచారం మేరకు కేసముద్రం ఎస్ ఐ మురళీధర్ రాజ్ తన సిబ్బందితో కలిసి కోరుకొండ పల్లి క్రాస్ రోడ్డు వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా ఓ తెల్లని ఎర్టిగా ( టీ ఎస్ 07యు పి 0754) కారులో నూజివీడుకు చెందిన ఇద్దరు పఠాన్ అస్లాంఖాన్ ఆటో డ్రైవర్, వైజాగ్ కు చెందిన వెదుల ప్రదీప్ కుమార్ క్యాబ్ డ్రైవర్ లు అక్రమంగా వైజాగ్ దగ్గర గల సీలేరు నుండి ఎండు గంజాయి రవాణా చేయుచుండగా వారిని అదుపులోనికి తీసుకొని వెంటనే ఇద్దరు పంచుల సమక్షంలో రూ. 1,25000 ల విలువైన 5 కిలోల గంజాయిని,కారును, రెండు మొబైల్ ఫోన్ లను సీజ్ చేసి, నేరస్తులను పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసినట్లు సీఐ వివరించారు. ఇట్టి కేసు విషయంలో మహబుబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య, కేసముద్రం ఎస్ఐ మురళీధర్ రాజ్, సిబ్బంది ఆర్ రాజు, కె. రామకృష్ణ,డి.మహేందర్,బి. వెంకన్న, కె.మధులను జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అభినందించారు.